జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

నిజామాబాద్ | సోమవారం 28 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 243 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## ప్రస్తుత టోల్ విధానానికి

# స్వస్తి



**త్వరలో కొత్త టోల్ చెల్లింపు విధానం అందుబాటులోకి**

**మల్టీలేన్ ఫ్రీ ఫ్లో టోలింగ్ వ్యవస్థ ఏర్పాటు ప్రక్రియ షురూ**

**రాష్ట్రంలో 11 టోల్‌ప్లాజాల వద్ద ఏర్పాటుకు టెండర్లు.. 6 నెలల్లో మొదలు**

**ఆర్ఎఫ్ఐడీ రీడర్లు, ఏఎన్‌పీఆర్ కెమెరాలతో ఫాస్టాగ్ నుంచి టోల్ వసూలు**

**ప్రస్తుతం ఉన్న టోల్ ప్లాజాల విధానం తొలగింపు**

జాతీయ రహదారులపై టోల్ చెల్లించేందుకు వాహనాలు టోల్‌బూత్ వద్ద ఆగాల్సిన అవసరం లేకుండానే టోల్ వసూలయ్యే కొత్త విధానం త్వరలో అందుబాటులోకి రానుంది. రాష్ట్రంలోని 11 టోల్ ప్లాజాల వద్ద ఈ కొత్త విధానంతో కూడిన టోల్‌బూత్‌ల ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. మరో ఐదారు నెలల్లో కొత్త టోల్ విధానం అమలు కానుంది. నగదు రూపంలో టోల్ చెల్లింపునకు స్వస్తి చెప్తూ తెచ్చిన ఫాస్టాగ్ విధానం వల్ల టోల్ బూత్‌ల వద్ద వాహనాలు ఆగాల్సిన అవసరం ఉండదన్న ప్రచారం జరిగినప్పటికీ వాస్తవానికి వాహనాలు కొంతమేర ఆగి ముందుకు కదలాల్సిన పరిస్థితి కొనసాగుతోంది. పండుగల వేళ సొంతూళ్లకు వెళ్లే వారి సంఖ్య పెరిగి రోడ్లపై వాహనాల రద్దీ ఉంటోంది. అలాంటి వేళల్లో టోల్ బూత్‌ల వద్ద వాహనదారులు అరగంటకుపైగా నిరీక్షించాల్సి వస్తోంది. దీంతో ఇక ఆ విధానాన్ని ఆపేసి కొత్త విధానం తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేసిన కసరత్తు ఇప్పటికి సాకారమైంది. కొత్త విధానం ప్రకారం.. ప్రతి లేన్‌పై గ్యాంట్రీలకు అమర్చిన ఆర్ఎఫ్ఐడీ రీడర్లు, ఆటోమేటిక్ నంబర్‌ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలు, రాడార్, లిడార్ తదితర పరికరాలు వాహనంపై ఉండే ఫాస్టాగ్, వాహన నంబర్, వాహనం వివరాలను గుర్తిస్తాయి. ఆ సమాచారాన్ని నేషనల్ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వ్యవస్థకు పంపి టోల్ మొత్తాన్ని ఆటోమేటిక్‌గా లెక్కించి ఫాస్టాగ్ నుంచి వసూలు చేస్తాయి. అంటే వాహనం ఆగకుండా.. బారియర్ ఎత్తే అవసరం లేకుండా.. టోల్ చెల్లించి ముందుకు వెళ్లిపోతుంది. ప్రస్తుతం ఉన్నట్టుగా ఒక్కో లేన్ బారియర్లు, అక్కడ సిబ్బంది కూర్చునే బూత్, వాహనాన్ని ఆపేసే సిగ్నలింగ్ వ్యవస్థ, బార్ రాడ్... ఇవేవీ ఉండవు. అక్కడ స్వాగత ద్వారం తరహాలో గ్యాంట్రీ ఉంటుంది.

# యువత నిస్తేజం.. నైపుణ్యంతో తేజం

**ఉమ్మడి జిల్లాలో ఖాళీగా మిగిలి పోతున్న యువత**



**నిజామాబాద్**

కేంద్ర కార్మిక శాఖ ఇటీవల పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం.. ఎలాంటి వృత్తి నైపుణ్య శిక్షణ తీసుకోకుండా, ఉద్యోగ ఉపాధి పనులకు దూరంగా ఖాళీగా ఉంటున్న యువత సంఖ్య ఎక్కువగా ఉంటోంది. ఉమ్మడి జిల్లాలో 25–29 ఏళ్ల వయసులో ప్రతి నలుగురిలో ఒకరు ఉద్యోగ, ఉపాధి అవకాశం కోసం నిరీక్షిస్తున్నారు. 22 నుంచి 26 శాతం మంది నిరుద్యోగ కారణంగా నిస్తేజంతో ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో ఎందరో యువత డిగ్రీ, పీజీలు పూర్తిచేసినా స్థానికంగా పారిశ్రామిక ఉపాధి అవకాశాలు లేకపోవడంతో గల్ఫ్ దేశాలకు వెళ్లాలనే ఆలోచనలో ఉంటున్నారు. ఎంతోమంది ఏళ్ల తరబడి వేచి చూస్తున్నారు. కానీ, కొత్త నైపుణ్యాలు అలవర్చుకుని స్థానికంగా ఉద్యోగాన్వేషణ చేసే ప్రయత్నం చాలామంది చేయడం లేదు. టీజీపీఎస్సీ, పోలీస్ తదితర ప్రభుత ఉద్యోగాలకు ఏళ్ల తరబడి సన్నద్ధమవుతున్నారు. పట్టణాలు, నగరంలోని లైబ్రరీలు, అద్దె గదులకే పరిమితమవుతున్నారు. అనుకున్న లక్ష్యం సాధించలేని వారు అటు ప్రైవేటు ఉద్యోగాలకు తగిన నైపుణ్యాలు లేక చివరకు ఖాళీగా మిగిలిపోతున్నారు. చాలామంది నైరాశ్యంలో కూరుకుపోతున్నారు. కొందరు ఆన్‌లైన్ జూదం ఊబిలో చిక్కుకుంటున్నారు. ఇంకొందరు గంజాయి, మద్యం వ్యసనాల బారినపడుతున్నారు. గ్రామాల్లో సైతం సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుని.. డబ్బు కోసం 'మ్యూల్ ఖాతాలు' తెరిచి అడ్డదారులు తొక్కుతున్నట్లు పోలీసుల విచారణలో బయటపడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్, డిగ్రీ పూర్తికాగానే యువతులకు వివాహాలు చేస్తున్నారు. కుటుంబ బాధ్యతలంటూ ఇళ్లకే పరిమితం చేస్తున్నారు. యువతులలో 70 శాతం మందికి పైగా ఉపాధి, ఉద్యోగాలకు దూరంగా ఉంటున్నారు.

**ప్రత్యామ్నాయ మార్గాలివే..**

ప్రభుత్వం నిజామాబాద్, కామారెడ్డిలో ఐటీ హబ్‌లతో కొత్త కొలువులు సృష్టించాలి. పాలిటెక్నిక్, ఏటీసీ కేంద్రాల్లో ఆధునిక సాంకేతిక, మార్కెటింగ్ ఆధారిత వృత్తివిద్య కోర్సులను అందుబాటులోకి తేవాలి. ఉద్యోగ మేళాలు విస్తృతంగా చేపట్టాలి. ఆన్‌లైన్ బెట్టింగ్, జూదం పర్యవసానాలపై గ్రామాలు, పట్టణాల్లో పోలీసులు అవగాహన కల్పించాలి. వ్యవసాయాధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలి. స్థానికంగా గ్రామీణ యువతకు ఉపాధి కల్పించేలా ప్రోత్సహించాలి.

# రద్దీ.. ఏళ్ల కొద్దీ

జిల్లాకేంద్రంలో నిత్యం రద్దీగా ఉండే సుభాష్ రోడ్డులో డివైడర్లు లేవు. ఇక్కడ ట్రాఫిక్ నియంత్రణ కష్టతరంగా మారింది. పండగ వేళల్లో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. డివైడర్లు నిర్మిస్తే ఇరువైపులా రాకపోకలకు వెసులుబాటు ఉంటుంది. నిర్మాణాలు లేక పండ్ల బండ్లు, ఇతర వాహనాల పార్కింగ్‌కి రోడ్డు మధ్య స్థలాన్ని వినియోగిస్తున్నారు. 80 అడుగుల మేర ఉన్న ఈ రోడ్డులో నిర్మాణాలు అవసరమని ప్రజలు చెబుతున్నారు. కామారెడ్డిలో కలెక్టరేట్‌కు వెళ్లే ప్రత్యామ్నాయ దారి(రామారెడ్డి రోడ్డు) విస్తరణకు నోచుకోవడం లేదు. ఇక్కడ వంద అడుగులకు విస్తరించి రోడ్డు మధ్యలో డివైడర్లు నిర్మిస్తే విశాలంగా మారనుంది. ఈ మార్గంలో నిత్యం వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వన్‌వే లేక వాహనాలు వేగంగా నడుపుతూ ఎదురెదురుగా ఢీకొని గాయాలపాలవుతున్నారు. కామారెడ్డి జిల్లాకేంద్రంలోని వాణిజ్య ప్రాంతాల్లో రోడ్లు ఏళ్ల కొద్దీ రద్దీగానే కనిపిస్తున్నాయి. మాస్టర్ ప్లాన్ మేరకు రోడ్ల విస్తరణతో పాటు డివైడర్లను ఏర్పాటు చేయాల్సి ఉన్నా చర్యలు లేవు. కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి పదేళ్ల కాలంలో కొంత మేర అభివృద్ధి పనులు చేపట్టినా.. వాణిజ్య ప్రాంతాల్లో కనీస చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది.



# కలిసికట్టుగా.. ప్లాస్టిక్ నిర్మూలన దిశగా ఆదర్శంగా నిలుస్తున్న సీతారాంపూర్ గ్రామం

**దోమకొండ**



ఆ గ్రామంలో ఉండేది 460 కుటుంబాలు.. జనాభా 1,186.. అయితేనేం ప్లాస్టిక్ రహితంగా తమ ఊరును తీర్చిదిద్దారు. గ్రామస్థులు, మహిళా సంఘాలు కలిసికట్టుగా ప్లాస్టిక్ నిర్మూలన కోసం నడుం బిగించారు. అధికారుల ప్రోత్సాహంతో తమ గ్రామాన్ని తీర్చిదిద్దుతున్నారు. పల్లెలకు ఆదర్శంగా నిలుస్తున్న ఆ గ్రామమే... కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని సీతారాంపూర్. ఇలా సాధ్యమైంది.. గతంలో జరిగిన ప్రజాపాలన సభలో ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచి నత్తి సంజీవ్ ముందుకొచ్చారు. అందుకు జిల్లా, మండల స్థాయి అధికారులు ప్రోత్సహించారు. ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్‌తో పాటు ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయని గ్రామ సభలు, సమావేశాల్లో అవగాహన కల్పించారు. మహిళా సంఘాలను కలుపుకొని ప్రతి ఇంటా ప్లాస్టిక్ వాడొద్దని సూచించారు. దుకాణాల్లోనూ ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిలిపేయాలని నిర్ణయించారు. ఇలా.. అందరూ తమ గ్రామం ఆదర్శంగా నిలవడానికి సమష్టిగా కదిలారు. ఇంటింటా ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమం చేపట్టారు. కిలో ప్లాస్టిక్‌ను గ్రామ పంచాయతీ వారికి అందిస్తే.. టిఫిన్ బాక్సును అందజేసి గ్రామస్థులను ప్రోత్సహించారు. ప్లాస్టిక్ నిర్మూలన కోసం చేస్తున్న కార్యక్రమాలను చూసి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఇటీవల గ్రామస్థులను అభినందించారు. ప్రతీ ఇంటికి జనపనార సంచులను అందించారు.

# వినాయక ఉత్సవాలకు కొత్త స్ఫూర్తి..

హిందూ పరిరక్షణ సమితి సేవలు అభినందనీయం

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:**

వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో ఏర్గట్ల మండల కేంద్రంలోని హిందూ పరిరక్షణ సమితి చేస్తున్న సేవలు అభినందనీయంగా నిలుస్తున్నాయి. గణేష్ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు గ్రామంలోని వినాయక మండపాలకు స్ఫూర్తినిస్తూ సమితి సభ్యులు అందిస్తున్న సహకారం స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది.దగత రెండేళ్లుగా హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. డీజేలు, అధిక శబ్ద కాలుష్యానికి దూరంగా భజనలు, కీర్తనలు, భక్తి గీతాలతో వినాయకులను నిమజ్జనానికి తరలించేలా యువతను సమితి సభ్యులు ప్రోత్సహిస్తున్నారు. స్వయంగా భజనలు, కీర్తనలు ఆలపిస్తూ యువతలో భక్తిభావాన్ని పెంపొందిస్తున్నారు.

**నిమజ్జనంలో మారుతున్న సంప్రదాయం**

గతంలో వినాయక నిమజ్జనాల సందర్భంగా డీజేలు, అధిక శబ్దాలు, ఇతర హడావుడి ఎక్కువగా ఉండేదని, ప్రస్తుతం



ఏర్గట్లలో పరిస్థితుల్లో గణనీయమైన మార్పు కనిపిస్తోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. మద్యం, డీజేలకు దూరంగా భక్తి భావంతో, భజనలు--కీర్తనలతో వినాయక నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించేలా యువత ముందుకు రావడం ఆధ్యాత్మిక వాతావరణానికి దోహదపడుతోంది. ప్రతి వినాయక మండపం వద్ద యువతను ప్రోత్సహిస్తూ, భక్తి కార్యక్రమాల వైపు అడుగులు వేయించేలా హిందూ పరిరక్షణ సమితి చేస్తున్న ప్రయత్నాలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. దీంతో గ్రామంలో వినాయక ఉత్సవాల నిర్వహణలో క్రమంగా సానుకూల మార్పు కనిపిస్తోందని స్థానికులు అంటున్నారు.

**ప్రశాంత వాతావరణమే లక్ష్యం**

రానున్న రోజుల్లో ఏర్గట్ల మండల కేంద్రంలో వినాయక ఉత్సవాలను పూర్తిగా ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేలా యువతను మరింతగా భాగస్వాములను చేయడమే తమ లక్ష్యమని హిందూ పరిరక్షణ సమితి సభ్యులు తెలిపారు. భక్తి, ఆధ్యాత్మికత, సామాజిక బాధ్యతతో ఉత్సవాలను నిర్వహించడం ద్వారా గ్రామంలో స్ఫూర్తిదాయకమైన వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వినాయక నవరాత్రుల నుంచి నిమజ్జనం వరకు భక్తి మార్గంలో యువ తను నడిపిస్తూ, ఆధ్యాత్మికతను పెంపొందించేలా హిందూ పరిరక్షణ సమితి చేస్తున్న సేవలను గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు.

# ఇందూర్ లో రాష్ట్ర స్థాయి అస్మిత రోడ్ సైక్లింగ్ పోటీలు



జండా ఊపి ప్రారంభించిన ఎంపీ అర్వింద్ ధర్మపురి

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** ఖేలో ఇండియా పోటీలకు నిజామాబాద్ నుండి అత్యధికంగా రిజిస్ట్రేషన్లు కావడం పట్ల ఎంపీ ధర్మపురి అరవింద్ హార్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఇందూరు బైపాస్ రోడ్డు లో ఖేలో ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అస్మిత రోడ్ సైక్లింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ అర్వింద్ ముఖ్య అతిథిగా పాల్గొని, జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. నిజామాబాద్ నుంచి దేశ, అంతర్జాతీయ క్రీడా పోటిల్లో పాల్గొన్న క్రీడాకారులు ఎన్నో పథకాలను సాధించారు అని గుర్తు చేశారు. క్రీడలను, క్రీడాకారులను కేంద్రప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, పోటీ దారులు ఓలంపిక్ పోటీలకు ఎదుగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సైక్లింగ్ క్రీడాకారులతో సెల్ఫీ తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ , మేయర్ ఉమారాణి , రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లారెడ్డి , భూలోకం విజయ కాంత్ రావు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కృపాకర్ రెడ్డి , జిల్లా ఒలంపిక్ సంఘం మాజీ అధ్యక్ష కార్యదర్శులు ఈగ సంజీవరెడ్డి , బొబ్బిలి నర్సయ్య , సీనియర్ న్యాయవాది రాజేందర్ రెడ్డి , ఎస్ ఆర్ విద్యాసంస్థల డీజీఎమ్ గోవర్ధన్ రెడ్డి , నగర కార్పొరేటర్లు, 33 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# నషాముక్త్ యువత అనే సంకల్పాన్ని నెరవేర్చడంలో అందరూ సహకరించాలి

. . . అదనపు కలెక్టర్ భుజంగరావు

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** వికసిత భారత్ కోసం నషాముక్త యువత అనే సంకల్పాన్ని నెరవేర్చడంలో ప్రతి ఒక్కరి సహకారాన్ని అందించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ,మేరా యువభారత్ సంయుక్త ఆధ్వర్యంలో నశాముక్త యువ సేవభారత్ 100 ఆదివారాల కార్యక్రమం లో భాగంగా రెండవ ఆదివారం నా ఆరోగ్యమే నా గర్వకారణం అనే నినాదంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) భుజంగరావు హాజరయ్యారు. ముందుగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మేరా యువభారత్ నశాముక్త భారత అభియాన్ పురస్కరించుకొని సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలై వారి వ్యక్తిగత జీవితాన్ని కోల్పోతున్నారని, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు లేని భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములమై కట్టుబడి ఉండాలన్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరి కుటుంబం, స్నేహితులు, బంధువులు, పొరుగువారు, అందరూ మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ జీవితంలో ఉత్తమ నైతిక విలువలను పాటిస్తూ మత్తు పదార్థాలు లేని జీవితాన్ని గడపాలని, సమాజంలోని ప్రతి ఒక్కరికి అవగాహన కలిగిస్తూ చైతన్యవంతమైన సాధికారత కలిగిన, అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రాజశ్రీ మాట్లాడుతూ యువతకు అందరికీ సాధారణ ఆరోగ్య పరీక్షలు, బిఎంఐ లెక్కించడం, హైటు, వెయిట్, బిపి నిర్ధారణ పరీక్షలు, టీబీ ఎంబీఏ నిక్షయమిత్ర నమోదు, ఎక్రే పరీక్షలు, రక్త పరీక్షలు, నశాముక్తభారతపై, మానసిక వ్యాధులపై అవగాహన కౌన్సిలింగ్, నిర్వహించామన్నారు. అదేవిధంగా మానసిక వ్యాధులు ఉన్నవారు టోల్ ఫ్రీ నెంబర్ 14416కు కాల్ చేసి జిల్లా సైకియాట్రిస్ట్ ద్వారా సలహాలు సూచనలు చికిత్స పొందాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మానసిక వ్యాధుల నిపుణులు డాక్టర్ విశాల్ మాట్లాడుతూ యువత భారతదేశానికి భవిష్యత్ తరాలకు గర్వకారణం అని ప్రపంచంలో ఏ దేశంలో లేనంత యువత భారతదేశంలో ఉన్నారని వీరి ద్వారానే భవిష్యత్తులో భారతదేశం అభివృద్ధి పదం వైపు నడుస్తుందన్నారు. పక్కన తీవ్రవాద దేశాల నుండి భారతదేశం లోకి యువతను మత్తుకు బానిస చేసేలాగా మత్తు పదార్థాలను గంజాయిని భారత దేశంలోకి రహస్యంగా చేరవేస్తున్నారని ప్రతి ఒక్క యువత అప్రమత్తంగా ఉండి మత్తు పదార్థాలకు గంజాయికి బానిస కాకుండా ఉండాలన్నారు. మేరా యువ భారత్ జిల్లా అధికారి రమేష్ మాట్లాడుతూ స్మోకింగ్, డ్రింకింగ్, మత్తు పదార్థాలు, డ్రగ్స్, ఆల్కహాల్ లాంటి వ్యసనాలకు బానిసలైన ఎవ్వరైనా జిల్లా ప్రభుత్వ




సాధారణ ఆసుపత్రిలో నిర్వహించే డి అడిక్షన్ సెంటర్ కి రిఫర్ చేయాలని ఉచిత చికిత్స అందిస్తున్నామని దీన్ని అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. నశాముక్త భారత అవగాహన కార్యక్రమం అనంతరం127 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా రక్త పరీక్షలు 69 మందికి, బిపి ,షుగర్ పరీక్షలు 98 మందికి, ఎక్రే పరీక్షలు 20 మంది విద్యార్థులకు, టీబీ ఎంబీఏ లో భాగంగా నిశ్చయిమిత్ర నమోదు 66 మంది విద్యార్థులు అయ్యారు. ఈ కార్యక్రమంలో జిజి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వెంకన్న, డిటిసి ఓ డాక్టర్ దేవి నాగేశ్వరి,డిహెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, డిపిఓ విశాల ఎస్సీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థినిలు, ఎస్సీ,బీసీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులు, వివిధ స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం



. బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి సందర్భంగా హనుమాన్ జంక్షన్ లోని విగ్రహాల పార్కు లో గల ఆయన విగ్రహానికి ఆదివారం బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్రోద్యమం లో గానీ, తెలంగాణ ఉద్యమం లోగాని కీలక పాత్ర పోషించారు. ఆయన తెలంగాణ జాతిపిత అని, ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ను ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బాండ్ పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు . కొండాలక్ష్మన్ బాపూజీ తెలంగాణ మలి దశ ఉద్యమం లో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన రథ యాత్ర లో మేము భాగస్వామ్యం అయినందుకు గర్విస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామ కృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, గౌరవ సలహాదారులు రమణ స్వామి, కొట్టూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐ వాకర్స్ ఇతర అసోసియేషన్ లకు ఆదర్శంగా నిలవాలి




అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** ఐ టీ ఐ వాకర్స్ ఇతర అసోసియేషన్ లకు అధర్శంగా నిలువాలని అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. నగరంలోని ఆదివారం ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హజరై కోత్త కార్యవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిఐ గ్రౌండ్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. వాకింగ్ గ్రూప్ రాజకీయం వైపు పోకుండా ఐకమత్యం గా ఉంటూ సమాజ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలన్నారు. బాడీ ఫిట్నెస్ ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చన్నారు. ఐటిఐ వాకర్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లాలోనే ఆదర్శ నిలిచిందన్నారు. వాకర్స్ అసోసియేషన్ సొంత డబ్బులతో సమాజసేవ కార్యక్రమంలో పాల్గొన్నందుకు అభినందించారు. ఐటిఐ గ్రౌండ్ లో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కూరగాయల ఉమారాణి,నుడా చైర్మన్ కేశ వేణు,డిసిసి డెలిగేట్ భక్తవత్సలం నాయుడు, కార్పొరేటర్లు, జగదీష్ కులకర్ని,మురళి,శ్రవణ్ రమేష్ గుప్తా,శ్రీనివాస్ రెడ్డి,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొండల పృథ్వీరాజ్,ప్రధాన కార్యదర్శి మోహన్ గైక్వాడ్,కోశాధికారి సీతారాములు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మట్టిగణపతి నిమజ్జనం



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** శ్రీ రవితేజ యూత్ సొసైటీ గణేష్ మండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన అతిపెద్ద 54 అడుగుల మట్టిగణపతి విగ్రహ నిమర్జన కార్యక్రమాన్ని ఆదివారం జరిగింది. నగర మేయర్ ఉమారాణి పంచామృతలతో అభిషేకించారు. ఈ సందర్భంగా వాటర్ పైపుల ద్వారా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా రవితేజ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రావిజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ముఖ్య అతిధిలుగా డా. కిషోర్ రెడ్డి, డా.ప్రగతి, డా. సృజిల్ బాబు, డా.భాస్కర్ రెడ్డి తో కలిసి అందించారు. మొదటి బహుమతి ఎలక్ట్రిక్ టు వీలర్ గోపు హవిష్, రెండవ బహుమతి యశ్రుత,మూడవ బహుమతి ఐదు తులాల వెండి, వసంత నాల్గవ బహుమతి సైకిల్ వరుణ్ కుమార్, ఐదవ బహుమతి రైస్ కుక్కర్ లు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు నీలగిరి రాజు, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి సభ్యులు మహేందర్, దయసాగర్, చందు, జైపాల్,లోకేష్, అమిత్, రాష్ట్రపాల్, వినయ్,లక్ష్మణ్, రాము, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# జిల్లాలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

సహకరించిన ప్రతీఒక్కరికి కృతజ్ఞతలు

నిజామాబాద్ పోలీస్ కమిషనర్

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో గణేష్ విగ్రహ ప్రతీష్టాపన నుండి నిమజ్జనం వరకు పండుగ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవడం సంతోషకరమని, సహకరించిన ప్రతి ఒక్కరికి పోలీసు కమిషనర్ సాయిచైతన్య కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ కమిషనరేటు పరిధిలో 5811 గణేష్ విగ్రహాలు ప్రతిష్టించడం జరిగిందని, ప్రతిష్టాపన అనంతరం భక్తులందరూ సాంప్రదాయం ప్రకారం 9, 11 రోజుల పాటు మండపాలలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తదుపరి నిమజ్జనం చేయడం జరిగిందన్నారు. దీనికి అన్ని మతాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించుకొని జయప్రదం చేయడం, నిమజ్జనం కోసం ప్రత్యేకంగా బాసర బ్రిడ్జి వద్ద కూడా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాసర , ఉమ్మెడ ఇవి కాకుండా మిగితా చాలా ప్రదేశాలలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వేడుకలు ప్రశాంత వాతావరణంలో గణేష్ విగ్రహాల ప్రతీష్టాపన, నిమజ్జనం వేడుకలు అన్నింటికి సార్వజనిక్ గణేష్ మండలి , విగ్రహ గణేష్ కమిటీలు , మజీద్ కమిటీలు, అన్నిమతాల ప్రజలు , ప్రతీ ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించారన్నారు. అదే విధంగా వివిధ శాఖల అధికారులు / సిబ్బంది ప్రత్యేకంగా రెవెన్యూ శాఖ, గ్రామ పంచాయతి మున్సిపాలటి , అబ్కారీ శాఖ, ఫైర్ సర్వీస్, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, గజ ఈతగాళ్లు అందరూ వారి సేవలను అందించారన్నారు. ఈ శుభ సందర్బంలో ప్రతీ ఒక్కరికి సీపీ సాయిచైతన్య కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.



# అక్షర జ్ఞానమే ఆయుధంగా.. అమ్మకు అక్షరమాల



715 మంది మహిళలకు అక్షరమాల పరీక్ష

గ్రామాల్లో ఉత్సాహంగా పాల్గొన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు





**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:** మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించడంతో పాటు చదువు పట్ల ఆసక్తిని కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర వయోజన విద్య కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో 'అమ్మకు అక్షరమాల' ప్రత్యేక పరీక్షను నిర్వహించారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు ఉత్సాహంగా పరీక్షకు హాజరయ్యారు.
మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన పరీక్షకు సుమారు 715 మంది మహిళలు హాజరైనట్లు మండల ఐకేపీ ఏపీఎం కుంట గంగాధర్ తెలిపారు. మహిళలు చదవడం, రాయడం వంటి ప్రాథమిక అక్షరాస్యత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఐఏఎస్ ఆదేశాల మేరకు, జిల్లా డీఆర్డీఏ పీడీ సాయన్న నేతృత్వంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఏపీఎం తెలిపారు. ఆయా గ్రామాల్లో పరీక్షల నిర్వహణను సర్పంచులు, ఉప సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పర్యవేక్షించారు. మహిళల్లో అక్షరాస్యత పెంపొందించడం ద్వారా కుటుంబం, సమాజ అభివృద్ధిలో వారు మరింత చురుకైన పాత్ర పోషించే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. పరీక్షకు హాజరైన మహిళలు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఐకేపీ సీసీ రవికుమార్, వీవోఏలు, మహిళా సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి

మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)**తెలంగాణ తొలిదశ ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, బహుజన హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సమాజం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. నిజాం పాలనలో ప్రజలు అనేక ఆంక్షలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో బాధితుల తరఫున న్యాయవాదిగా వాదించి వారికి అండగా నిలిచిన ధైర్యవంతుడని కొనియాడారు. వందేమాతరం పాడటానికే ఆంక్షలు ఉన్న సమయంలో ప్రజల హక్కుల కోసం ఆయన పోరాడారని గుర్తుచేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా సామాజిక న్యాయం, బహుజన రాజ్యాధికారం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షకు మద్దతుగా తన మంత్రి పదవికి సైతం స్వచ్ఛందంగా రాజీనామా చేసిన గొప్ప తెలంగాణవాది అని అన్నారు.
తెలంగాణ సాధన కోసం చివరి శ్వాస వరకు పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఆమె అన్నారు. సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలు బలపడేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ఆచరణలో కొనసాగించినప్పుడే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం చేసిన పోరాటాలు, ప్రజా సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాసర్ల గోదావరి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వజ్ఞ బ్రహ్మ స్వర్ణ సంఘం అధ్యక్షుడిగా చేపూరి వెంకటస్వామి చారి

ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక..

సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడి





**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** విశ్వజ్ఞ బ్రహ్మ స్వర్ణ సంఘం నూతన అధ్యక్షుడిగా చేపూరి వెంకటస్వామి చారిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చేపూరి వెంకటస్వామి చారి, ప్రధాన కార్యదర్శిగా ఉపేష్ చారి, కోశాధికారిగా పిర్కోజి శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులుగా కనకంటి వంగల దుర్గాప్రసాద్ చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన చేపూరి వెంకటస్వామి చారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో విశ్వజ్ఞ బ్రహ్మ స్వర్ణ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న స్వర్ణకార సంఘం, పట్టణ స్వర్ణకార సంఘం, సువర్ణ కళాకారుల సంఘం, యువజన సంఘం సభ్యులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. సంఘ సభ్యుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. స్వర్ణకారుల సంక్షేమం, సంఘ సభ్యుల ఐక్యత, వృత్తిపరమైన అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని వెంకటస్వామి చారి తెలిపారు. సంఘ అభివృద్ధికి సభ్యుల సూచనలు, సలహాలను తీసుకుంటూ సమిష్టిగా పనిచేస్తానని చెప్పారు. తనకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు మరోసారి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. నూతన కార్యవర్గానికి సభ్యులు అభినందనలు తెలియజేస్తూ సంఘం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంఘ శాశ్వత గౌరవ అధ్యక్షులు ఉగ్రవాయి రాఘవుల చారి, శాశ్వత గౌరవ సలహాదారు వంగాల శ్రీనివాస్ చారి, గౌరవ సలహాదారులు వంగాల పుండరీక చారి, కె. లక్ష్మయ్య, వంగాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ఎన్నిక సందర్భంగా సభ్యులు హర్షం వ్యక్తం చేసి, నూతన అధ్యక్షుడు మరియు కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు

## క్యాసంపల్లి తండాలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోత



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ముగ్గు పోత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం సజావుగా జరిగేలా ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా గ్రామంలో ఇళ్లకు ముగ్గు పోశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణ పనులను చేపట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మౌలిక వసతులతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ సెక్రటరీ నాగరాణి, గ్రామ ప్రజలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకు అక్షరమాల: మద్నూర్, డోంగ్లి మండలాల్లో ఉల్లాస్ పరీక్షలు






**మద్నూర్ సెప్టెంబర్ 27:( ప్రజా జ్యోతి )** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఉల్లాస్' పథకం రెండవ విడతలో భాగంగా నిరక్షరాస్యులైన మహిళా సంఘాల సభ్యులకు ఆదివారం వివిధ గ్రామాల్లో అక్షరాస్యత పరీక్షలు నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల్లో ఉంటూ చదువుకోని మహిళల కోసం ప్రత్యేకంగా రాత్రి బడులు ఏర్పాటు చేసి, వారికి కనీస అక్షరజ్ఞానం, సంఖ్యా జ్ఞానాన్ని నేర్పించారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులకు ఈరోజు ఆయా గ్రామాల్లో పరీక్షలు జరిగాయి.మద్నూర్ మండలంలోని 16 గ్రామ సంఘాల పరిధిలో మొత్తం 575 మంది మహిళా సభ్యులు ఈ పరీక్షకు హాజరై ఉత్సాహంగా పేపర్లు రాశారు. అలాగే, డోంగ్లి మండలంలోని 9 గ్రామ సంఘాల పరిధిలో 195 మంది సంఘాల సభ్యులు పరీక్ష రాశారని అధికారులు తెలిపారు. వృద్ధాప్యంలోనూ, పనుల ఒత్తిడిలోనూ రాత్రి బడులకు వచ్చి చదువు నేర్చుకుని, ఈరోజు ఎంతో ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాసిన 'అమ్మల'ను గ్రామస్థులు, అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ అధికారులు, వీవోఏలు, రాత్రి బడి నిర్వాహకులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఈ మెట్ల బావి అందాలు చూడతరమా



**ప్రజా జ్యోతి, లింగంపేట్ సెప్టెంబర్ 27** లింగంపేట మండల కేంద్రంలో జక్సాని నాగన్న బావి ఇది సుమారు 500 సంవత్సరాల క్రితం నిర్మించబడిందని భావిస్తున్నారు ఈ దిగుడు బావిని భూగర్భంలో దాదాపు 100 లోతులో ఐదు అంతస్తులుగా అందమైన రాతి కట్టడాలతో మెట్లతో నిర్మించారు, ఇది నిర్లక్ష్యానికి గురై శిధిలావస్థకు చేరిన ఈ చారిత్రాత్మక కట్టడాన్ని ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభివృద్ధి చేశారు, దీనిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేశారు, ఇది ప్రస్తుతం ఫోటోషూట్లకు, సందర్శకులను ఆకర్షిస్తుంది.

## ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఖో-ఖో జట్ల ఎంపిక పోటీలు

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా (నిజామాబాద్, కామారెడ్డి) ఖో-ఖో సీనియర్ మెన్, విమెన్స్ జట్ల ఎంపిక పోటీలు ఈ నెల 29న కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (సి ఓ ఏ ఎస్) గ్రౌండ్స్‌లో నిర్వహించనున్నట్లు నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఖో-ఖో రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించే జట్లను ఎంపిక చేసేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఎంపిక పోటీలకు ఉమ్మడి జిల్లాలోని ఖో-ఖో క్రీడాకారులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రతిభను ప్రదర్శించాలని నిర్వాహకులు కోరారు. సెప్టెంబర్ 29న ఉదయం 9 గంటల లోపు క్రీడాకారులు కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (సి ఓ ఏ ఎస్) గ్రౌండ్స్‌కు చేరుకుని ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేశ్వరరావు వద్ద రిపోర్ట్ చేయాలని సూచించారు.ఈ ఎంపిక పోటీల ద్వారా సీనియర్ మెన్ విభాగంలో 15 మంది, సీనియర్ విమెన్స్ విభాగంలో 15 మంది క్రీడాకారులను ఎంపిక చేసి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్లుగా రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించి తమ క్రీడా ప్రతిభను చాటుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.రాష్ట్రస్థాయి ఖో-ఖో ఎంపిక పోటీలు అక్టోబర్ 15వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు జీ.వి. భూమారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.డి. అతికుల్లా, కోశాధికారి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో ఖో-ఖో క్రీడ అభివృద్ధికి అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందని, ప్రతిభ కలిగిన క్రీడాకారులకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఉమ్మడి జిల్లాలోని అర్హత కలిగిన సీనియర్ మెన్, విమెన్స్ ఖో-ఖో క్రీడాకారులు ఈ ఎంపిక పోటీలకు నిర్ణీత సమయానికి హాజరై తమ ప్రతిభను నిరూపించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఎంపిక పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు

## వడ్ల లారీని అడ్డగించి డబ్బులు డిమాండ్ నలుగురిపై కేసు నమోదు

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి )** పెద్ద శంకరంపేట్ మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన వడ్ల వ్యాపారి సకినాల సురేందర్ కు చెందిన వడ్ల లారీని అడ్డగించి డబ్బులు డిమాండ్ చేసిన ఘటన కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం ఎల్లారెడ్డి మెదక్ ప్రధానరహదారి మల్లాయిపల్లి గ్రామ సమీపం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డి ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం... సురేందర్ తన వద్ద ఉన్న వడ్లను లారీలో లోడ్ చేసి ఆంధ్రప్రదేశ్‌లోని సాయిరాం రైస్ ఇండస్ట్రీస్‌కు తరలిస్తుండగా , సెప్టెంబర్ 26 రాత్రి సమయంలో మల్లాయిపల్లి గ్రామ సమీపంలో నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు కారులో వచ్చి లారీని అడ్డగించారన్నారు.
బాన్సువాడకు చెందిన ఎం.డి. అబ్దుల్ మోసిన్, గాండ్ల సుధీర్, ఎడ్ల మహేష్ కుమార్, బుడ్డి ఆనంద్ లుగా గుర్తించిన నిందితులు లారీ డ్రైవర్‌ను బెదిరించి రూ. 1,20,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించినట్లు లారీ యజమాని సకినాల సురేందర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ మేరకు బాధితుడి ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పాటే ఆయుధంగా.. గళమే గుర్తింపుగా మద్నూర్ యువ గాయని గల్కట్వార్ సంధ్యారాణి ప్రస్థానం బి నేటి యువతకు స్ఫూర్తిదాయకం

**మద్నూర్ సెప్టెంబర్ 27:(ప్రజా జ్యోతి )** మారుమూల గ్రామం, నిరుపేద కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి తన గళంతో గుర్తింపు తెచ్చుకుంటోంది మద్నూర్ యువతి గల్కట్వార్ సంధ్యారాణి. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ చదువును కొనసాగిస్తూనే జానపద కళను నమ్ముకుంది.మద్నూర్ మండల కేంద్రానికి చెందిన సంధ్యారాణి తండ్రి సాయిలు ఆటో డ్రైవర్ కాగా, తల్లి సవిత వ్యవసాయ కూలీ. బీఈడీ బిచ్కుంద 2021లో, ఎమ్మెస్సీ 2024లో కామారెడ్డి ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేసిన ఆమె ప్రభుత్వ ఉద్యోగానికి సన్నద్ధమవుతూనే పాటల ప్రపంచంలో తనదైన ముద్ర వేస్తోంది.తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరా మహిళా శక్తి" పథకంపై రూపొందించిన చైతన్య గీతాన్ని ఆలపించి అధికారులు, మహిళా సంఘాల నుంచి ప్రశంసలు అందుకుంది. మహిళా సాధికారతను చాటేలా సాగిన ఆ పాట విశేషంగా ఆకట్టుకుంది. అంతకుముందు "మోగిన నగారా – ఓటరు చైతన్య గీతాలు" ద్వారా ఓటు ప్రాధాన్యతను చాటింది. తెలంగాణ రచయితల వేదిక, ప్రజా గాయకుడు గద్దర్ రెండవ వార్షికోత్సవ మహాసభల్లో పాటలు పాడి విమలక్క చేతుల మీదుగా సత్కారం పొందింది. "రేలా రే రేలా" కార్యక్రమంలో "బండెనుక బండి కట్టే" పాటతో ఆకట్టుకుంది.సంధ్యారాణి ప్రతిభను గుర్తించి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ,






కలెక్టర్, సి పి సాయి చైతన్య, తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ గడుగు గంగాధర్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, సంస్కృతిక కళాకారుడు అష్టా గంగాధర్ తదితరులు అభినందించారు. పేదరికాన్ని జయిస్తూ జానపద కళను కాపాడుతున్న సంధ్యారాణి నేటి యువతకు స్ఫూర్తి అని స్థానికులు అంటున్నారు.

# ఆటపాటలతో సందడిగా గణేష్ యువసేన వేడుకలు

**ఉత్తునూర్ శివారులో యువత ఉత్సాహం**
**ప్రత్యేక కార్యక్రమాలతో అలరించిన గణేష్ యువసేన యూత్**

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)**సదాశివనగర్ మండలంలోని ఉత్తునూర్ గ్రామ శివారులో గణేష్ యువసేన యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని ఆటపాటల కార్యక్రమాలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. గణనాథుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి యువతతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై సందడి చేశారు. భక్తి, వినోదం, స్నేహభావం కలగలిసిన వాతావరణంలో కార్యక్రమాలు ఉల్లాసంగా కొనసాగాయి. ఈ సందర్భంగా గణేష్ యువసేన యూత్ సభ్యులు యువత కోసం పలు రకాల ఆటలు, పాటలు, వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడంతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. ఒకరితో ఒకరు పోటీపడుతూ ఆటల్లో పాల్గొన్న యువత ఉత్సాహంతో కేరింతలు కొడుతూ వేడుకలను ఆస్వాదించారు. పాటలు, ఆటలు, వినోద కార్యక్రమాలతో యువతలో కొత్త ఉత్సాహం నెలకొంది. వినాయక నవరాత్రి వేడుకలు కేవలం



భక్తి కార్యక్రమాలకే పరిమితం కాకుండా యువతను ఒకచోట చేర్చి వారిలో స్నేహభావం, ఐక్యత, సామాజిక బాధ్యతను పెంపొందించే విధంగా నిర్వహించాలనే ఉద్దేశంతో గణేష్ యువసేన ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ యువత అంతా కలిసికట్టుగా కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమానికి వచ్చిన గ్రామస్తులు కూడా యువత నిర్వహించిన ఆటపాటలను ఆసక్తిగా తిలకించారు. యువత ఉత్సాహంగా నిర్వహించిన కార్యక్రమాలను అభినందించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఇలాంటి సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడటంతో పాటు యువతలో ఐక్యత మరింత బలపడుతుందని పలువురు పేర్కొన్నారు. గణేష్ యువసేన యూత్ సభ్యులు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహించారు. గ్రామస్తులు, యువత అందించిన సహకారంతో వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. వినాయకుని భక్తి భావంతో పాటు ఆటపాటలతో యువత ఉత్సాహంగా గడపడంతో ఉత్తునూర్ గ్రామ శివారులో పండుగ వాతావరణం నెలకొంది. రాబోయే రోజుల్లో కూడా గణేష్ ఉత్సవాల్లో భాగంగా మరిన్ని సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని యువత ఆకాంక్షించింది. గణేష్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటపాటల కార్యక్రమం యువతలో ఉత్సాహాన్ని నింపుతూ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది

# నవభారత్ సాక్షరత ఉల్లాస్‌లో మహిళలకు పరీక్షలు

**మహిళల్లో అక్షర జ్ఞానం పెంపొందించడమే లక్ష్యం**
**నవభారత్ సాక్షరత ఉల్లాస్‌లో భాగంగా**
**'అమ్మకు అక్షరమాల' పరీక్షలు**
**కామారెడ్డి మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో తొలి విడత పరీక్షలు**
**ఉత్సాహంగా పాల్గొని పరీక్షలు రాసిన మహిళలు**
**ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు: ఏపీఎం శ్రీనివాస్**

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించి, ప్రతి ఒక్కరికీ చదవడం, రాయడం, ప్రాథమిక లెక్కలు నేర్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన నవభారత్ సాక్షరత ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కామారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళలకు అక్షరాస్యత పరీక్షలు నిర్వహించారు. 'అమ్మకు అక్షరమాల' పేరుతో నిర్వహించిన ఈ పరీక్షలకు మహిళల నుంచి మంచి స్పందన లభించింది. గ్రామానికి 30 మంది చొప్పున మహిళలను ఎంపిక చేసి తొలి విడతగా పరీక్షలు నిర్వహించినట్లు ఏపీఎం శ్రీనివాస్ తెలిపారు. కామారెడ్డి మండల పరిధిలోని ఇస్రోజీవాడి, గర్గుల్, గూడెం, శబ్దిపూర్ తండా, శబ్దిపూర్, ఉగ్రవాయి, క్యాసంపల్లి తండా, క్యాసంపల్లి, రాఘవపూర్, కోటాలపల్లి, లింగయ్యపల్లి, చిన్న మల్లారెడ్డి, నర్సన్నపల్లి, తిమ్మక్‌పల్లి గ్రామ పంచాయతీల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో నిర్ణీత సమయానికి మహిళలు పరీక్షా కేంద్రాలకు చేరుకుని ఎంతో ఉత్సాహంగా పరీక్షలు రాశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని అధికారులు తెలిపారు.

**అక్షరాస్యతతో మహిళలకు ఆత్మవిశ్వాసం**

చదువుకు దూరంగా ఉన్న మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నవభారత్ సాక్షరత ఉల్లాస్ కార్యక్రమం ద్వారా ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వివిధ కారణాలతో చిన్నతనంలోనే చదువుకు దూరమైన మహిళలకు తిరిగి విద్యను అందించే ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. మహిళలు తమ పేరును రాయడం, ఇతరుల పేర్లు చదవడం, సంఖ్యలను గుర్తించడం, సాధారణ లెక్కలు చేయడం, రోజువారీ జీవితంలో అవసరమైన సమాచారాన్ని చదివి అర్థం చేసుకోవడం వంటి ప్రాథమిక అంశాల్లో నైపుణ్యం సాధించేలా శిక్షణ అందిస్తున్నారు.
'అమ్మకు అక్షరమాల' కార్యక్రమం ద్వారా మహిళల్లో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు వారి కుటుంబాల్లో కూడా విద్యపై అవగాహన పెంచేందుకు ప్రయత్నం జరుగుతోందని అధికారులు పేర్కొన్నారు. ఒక మహిళ అక్షరాస్యురాలిగా మారితే దాని ప్రభావం కుటుంబంలోని పిల్లలపై కూడా ఉంటుందని, పిల్లల చదువుపై తల్లులు



మరింత శ్రద్ధ చూపేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.
ఉత్సాహంగా పరీక్షలు రాసిన మహిళలు పరీక్షల నిర్వహణ సందర్భంగా గ్రామాల్లో మహిళలు ఉత్సాహంగా పరీక్షా కేంద్రాలకు తరలివచ్చారు. కొంతమంది మహిళలు తమ రోజువారీ పనులను పక్కనపెట్టి పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల్లో మహిళలకు అవసరమైన సౌకర్యాలు కల్పించి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు పర్యవేక్షించారు. పరీక్షలు రాస్తున్న సమయంలో మహిళల్లో ఎంతో ఆసక్తి, ఉత్సాహం కనిపించింది. మండలంలోని అన్ని గ్రామాల్లో తొలి విడత పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయని ఏపీఎం శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామ స్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు ప్రత్యేకంగా కృషి చేశారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో కూడా సాక్షరత కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి చదువుకు దూరంగా ఉన్న వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగుతాయని తెలిపారు.



**గ్రామ స్థాయిలో సమన్వయంతో కార్యక్రమం**

నవభారత్ సాక్షరత ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పరీక్షలను విజయవంతం చేయడంలో గ్రామ స్థాయిలోని వీవోఏలు, సీసీలు, గ్రామ సంఘాల మహిళలు కీలక పాత్ర పోషించారు. మహిళలను పరీక్షలకు సిద్ధం చేయడం, పరీక్షా కేంద్రాలకు తీసుకురావడం, అవసరమైన సమాచారం అందించడం వంటి కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా కార్యక్రమానికి సహకరించారు.
అక్షరాస్యత అనేది కేవలం చదవడం, రాయడం వరకే పరిమితం కాకుండా వ్యక్తి జీవితంలో మార్పు తీసుకువచ్చే సాధనమని నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ పథకాలు, బ్యాంకింగ్ సేవలు, ఆరోగ్యం, వ్యవసాయం, మహిళా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారాన్ని స్వయంగా తెలుసుకునేందుకు అక్షరాస్యత ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు అక్షరాస్యతను సాధించడం ద్వారా తమ కుటుంబాల అభివృద్ధికి మరింతగా తోడ్పడే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. నవభారత్ సాక్షరత ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విజయవంతం చేయడానికి గ్రామ స్థాయి సిబ్బంది, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వీవోఏలు, సీసీలు, గ్రామ సంఘాల మహిళలు, మహిళా అభ్యాసకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని పరీక్షల నిర్వహణకు సహకరించారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో నిర్వాహకులు, సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు.

# నేడు కామారెడ్డి మండలంలో ప్రజావాణి

**ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహణ**
**సమస్యల పరిష్కారానికి ప్రజలు దరఖాస్తులు సమర్పించాలి**



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో నేడు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల ఎంపీడీవో హెప్సీబా రాణి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు.కామారెడ్డి మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన ప్రజలు తమ సమస్యలు, అవసరాలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అంశాలు, గ్రామాభివృద్ధి పనులు తదితర విషయాలపై దరఖాస్తులు సమర్పించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరుకానున్నారని ఎంపీడీవో హెప్సీబా రాణి తెలిపారు. ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, వాటిని పరిశీలించి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీల పరిధిలో ఏవైనా సమస్యలు ఉన్నా, ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన దరఖాస్తులు సమర్పించాల్సి ఉన్నా ప్రజావాణి కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని మండల అధికారులు కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు.

# ఇస్రోజీవాడి చైతన్య యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)**



కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలోని చైతన్య యువజన సంఘం 81వ సంవత్సర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని యువత, సంఘ సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. గ్రామ అభివృద్ధి, యువత ఐక్యత, సామాజిక సేవా కార్యక్రమాల్లో సంఘం మరింత చురుగ్గా పనిచేసేలా నూతన కమిటీ కృషి చేయాలని సభ్యులు ఆకాంక్షించారు. చైతన్య యువజన సంఘం నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా మనేటి ప్రతాప్, ఉపాధ్యక్షుడిగా దొడ్లే సింహాద్రి, కార్యదర్శిగా లోకోటి శ్రీకాంత్ (), కోశాధికారిగా రమేష్ రాజు (), సలహాదారుగా కంచర్ల నితిన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చైతన్య యువజన సంఘం ఆశయాలకు అనుగుణంగా యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. గ్రామంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. యువతలో సేవా భావాన్ని పెంపొందించడంతో పాటు క్రీడలు, విద్య, సామాజిక కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని నూతన కార్యవర్గం నిర్ణయించినట్లు తెలిపారు. సంఘం సభ్యులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో సంఘం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.
నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మనేటి ప్రతాప్ ఆధ్వర్యంలో చైతన్య యువజన సంఘం మరింత బలోపేతం కావాలని గ్రామ యువత, పెద్దలు అభినందనలు తెలిపారు.

# మహిళలకు అక్షరమాల పరీక్షలు



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో ఆదివారం నవభారత్ సాక్షరత ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా 'అమ్మకు అక్షరమాల' పేరుతో మహిళలకు తొలి విడత పరీక్షలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్షల్లో గ్రామానికి చెందిన సుమారు 60 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని పరీక్షలు రాశారు. మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించడం, చదువు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం, చదవడం, రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముగిశాయని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా సర్పంచ్ యాదగిరి గౌడ్ మాట్లాడుతూ మహిళలు విద్యావంతులుగా మారడం ద్వారా కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. సాక్షరత కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ చదవడం, రాయడం నేర్చుకోవాలని సూచించారు. పరీక్షల్లో మహిళలు చూపిన ఉత్సాహం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వీవీఏలు, సీఏలు, గ్రామ సంఘం మహిళలు, సాక్షరత కార్యక్రమ నిర్వాహకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధారిలో ఉల్లాస్ పరీక్షలు

**గాంధారి, సెప్టెంబరు 27(ప్రజాజ్యోతి )**



గాంధారి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 'అమ్మకు అక్షరమాల' కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్ పరీక్షలు నిర్వహించారు. గాంధారి మండల సమాఖ్య పరిధిలోని అభ్యాసకులు పరీక్షలకు హాజరయ్యారు.పరీక్షల నిర్వహణ తీరును ఏపీడీ విజయలక్ష్మి, డీపీఎం రాజయ్య, ఉల్లాస్ కోఆర్డినేటర్ రవీందర్, ఏపీఎం ప్రసన్నకుమార్, సీసీ గొర్రె రాములు, అకౌంటెంట్ సుధాకర్ పరిశీలించారు. పరీక్షలు సజావుగా జరిగేలా వీఓఏలు లక్ష్మీదేవి, లక్ష్మీప్రియ, సవిత, అన్విత, స్వప్న తదితరులు సహకరించారు.ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యుల్లో అక్షరాస్యత పెంపొందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు పరిశీలించారు. అక్షరాస్యత సాధనలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

**స్వరాష్ట్ర సాధన కోసం జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు**

**కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు**

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన దేశానికి, తెలంగాణ సమాజానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ దేశసేవ, ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడంతో పాటు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆయన కీలకంగా పనిచేశారని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాలపాటు నిరంతరంగా పోరాటం చేస్తూ ప్రజల ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. తెలంగాణ




ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, స్వరాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి చిరస్మరణీయమని ఎస్పీ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తన ఇల్లు, ఆస్తులను సైతం ఉద్యమ కార్యక్రమాలకు వినియోగిస్తూ స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఆయన త్యాగం, నిబద్ధత ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. పదవులు, వ్యక్తిగత ప్రయోజనాల కంటే ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ఆయన ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని ఎస్పీ పేర్కొన్నారు. దేశం, సమాజం కోసం పనిచేసిన మహనీయుల త్యాగాలను యువత తెలుసుకోవాలని, వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో సేవాభావం, బాధ్యత, దేశభక్తి పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, వివిధ పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది, ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించారు.

## గాంధారిలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి



**గాంధారి, సెప్టెంబరు 27(ప్రజాజ్యోతి )** గాంధారి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను, ఆశయాలను స్మరించుకున్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన నిస్వార్థ నాయకుడిగా కొండ లక్ష్మణ్ బాపూజీ నిలిచారని పలువురు పేర్కొన్నారు. పద్మశాలి సమాజానికి, చేనేత కార్మికులకు అండగా నిలిచి, తెలంగాణ సాధన కోసం జీవితాంతం పోరాడారని కొనియాడారు. విలువలతో కూడిన రాజకీయాలకు కట్టుబడి యువతకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అశోక్, పట్టణ సంఘ అధ్యక్షుడు క్యాతం కృష్ణ, ఉపాధ్యక్షులు సామల రాజు, కోశాధికారి తాటిపాముల శివ, కార్యదర్శులు, సలహాదారులు ప్రభు, సంతోష్, సత్యం, భాస్కర్, శ్రీనివాస్, లక్ష్మణ్‌తో పాటు సంఘ సభ్యులు, యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

# అమ్మకు అక్షరమాల పరీక్షలకు మహిళల విశేష స్పందన

**15,556 మంది మహిళల హాజరు**

**99.5 శాతం హాజరు నమోదు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి ఆర్ డి ఏ-టి ఎస్ సి ఆర్ పి ఆధ్వర్యంలో యూ ఎల్ ఎల్ ఏ ఎస్ "అమ్మకు అక్షరమాల" కార్యక్రమంలో భాగంగా జాతీయ అక్షరాస్యత మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉల్లాస - ఫైనల్ పరీక్షలు ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రశాంతంగా జరిగాయి. అదనపు డి ఆర్ డి ఓ కె.పి. విజయలక్ష్మి పర్యవేక్షణలో కామారెడ్డి జిల్లాలో పరీక్షలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. జిల్లాలోని 25 మండలాల్లో 520 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా, స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పరీక్షలకు హాజరయ్యారు. గత నెల రోజులుగా స్వయం సహాయక సంఘాల్లో చదవడం, రాయడం రాని మహిళలను గుర్తించి, వారికి అక్షరాస్యత కల్పించేందుకు వివో ఎస్ స్వచ్ఛంద ఉపాధ్యాయులుగా రాత్రి వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించారు. చదవడం, రాయడంపై వారికి శిక్షణ అందించారు. ఉల్లాస్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా స్థాయిలో డి ఆర్ డి- ఏ టిఎస్పిఆర్పి అధికారులకు మండలాల వారీగా విధులు కేటాయించి, పరీక్షా కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు. డి ఆర్ డి ఏ అదనపు




డి ఆర్ డి ఓ కె.పి. విజయలక్ష్మి గాంధారి, బాన్సువాడ, బీర్కూర్, మహ్మద్‌నగర్ మండలాల్లో పర్యటించి పలు ఉల్లాస్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ టి ఓ ఎస్ ఎస్ ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ రవీందర్, కామారెడ్డి జిల్లా ఉల్లాస్ ఇన్‌చార్జి కోఆర్డినేటర్ శుభం క్షేత్రస్థాయిలో పర్యటించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. సదాశివనగర్ మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉల్లాస్ పరీక్షా కేంద్రాన్ని నిజామాబాద్ జిల్లా వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు ఏ. పురుషోత్తం సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఎం ఈ పిఎంఏ పరిధిలో పిడి ఎంఈపిఎస్ఏ శ్రీధర్ రెడ్డి పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 15,634 మంది అభ్యాసకులను పరీక్షలకు సిద్ధం చేయగా, 15,556 మంది మహిళలు పరీక్షలకు హాజరయ్యారు. దీంతో 99.5 శాతం హాజరు నమోదైంది. "అమ్మకు అక్షరమాల" పరీక్షలకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది. పండగ వాతావరణాన్ని తలపించేలా మహిళలు ఉత్సాహంగా పరీక్షలకు హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు కూడా పరీక్షా కేంద్రాలను సందర్శించి మహిళలకు ప్రశ్నపత్రాలు, పెన్నులు అందజేసి పరీక్షలను ప్రారంభించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లను సమన్వయంతో, బాధ్యతాయుతంగా పూర్తి చేసి పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన ఎస్ సి ఆర్ పి సిబ్బంది, అదనపు డి ఆర్ డి ఓ కె.పి. విజయలక్ష్మి, డిపిఎం లు, ఏపిఎం లు, సిసి లు, వివో ఎస్, పిడి ఎం ఈ పి ఎం ఏ సిబ్బంది, ఆర్ పి ఎస్ మరియు సిబ్బందిని డిఆర్పిఓ పి. దామోదర్ అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించడంతో పాటు, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచి సామాజికంగా, ఆర్థికంగా మరింత సాధికారత సాధించేలా కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## అక్షర బాటలో చద్మల్ తండా మహిళాలు




**గాంధారి, సెప్టెంబర్ 27 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం చద్మల్ తండాలో ఆదివారం ఐకేపీ ఆధ్వర్యంలో ఉల్లాస్ (నవభారత సాక్షరతా కార్యక్రమం) నిర్వహించారు. గ్రామ సంఘం అధ్యక్షురాలు మాలి సేవ్-నారాయణ, వీఓ శ్రావణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలు, 15 ఏళ్లు పైబడిన బాలికలకు ప్రాథమిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. పేర్లు రాయడం, చదవడం, ఇంటి నంబర్లను గుర్తించడం, రాయడం వంటి అంశాలను అభ్యసింపజేశారు. ఆధార్, బ్యాంకు, సంతకం తదితర నిత్య జీవితంలో ఉపయోగించే పదాలను చదవడం, రాయడంపై శిక్షణ ఇచ్చారు. మహిళలు, బాలికలు ఉత్సాహంగా పాల్గొని బ్లాక్‌బోర్డుపై స్వయంగా రాస్తూ సాధన చేశారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యతను సాధించేందుకు ఉల్లాస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు స్ఫూర్తిదాయకం



**అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని సి.ఎస్. చర్చి ఎదుట ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ప్రజా నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోదావరి స్వామి, బీసీ వెల్ఫేర్ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. బహుజన సమాజ నేతలు కొత్తపల్లి మల్లయ్య, క్యాతం సిద్దిరాములు, బీసీ సంఘ నాయకులు శివరాములు, శంకర్, రాజయ్య, నాగరాజు, శ్రీనివాస్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు సరిగాద లక్ష్మీ నర్సయ్య, పట్టణ అధ్యక్షులు సబ్బని కృష్ణ హరి, స్వామి, రాజయ్య, డిపి సీడీవో నర్సయ్య, ఏబిసిడిఓ చక్రధర్, నరేష్, పవన్, సునీత, స్వామి, విజయశాంతి, కృష్ణ ప్రసాద్, శాంతయ్య, శ్రీకర్ తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించారు.

## చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి ఆర్య సమాజ మందిరంలో 57 గ్రామాలకు చెందినటువంటి సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగినది ఎన్నికైనటువంటి అధ్యక్షులు గుండా హరినాథ్ ఆర్య అధ్యక్షతన మరియు ఉపాధ్యక్షులు డికొండ రామచంద్రం తన్నీరు నరేందర్, క్యాషియర్ దాసరి వెంకటి, సెక్రటరీ డైరెక్టర్స్ బత్తిని నాగభూషణం, కుసుమ విట్టల్ న్యాలపల్లి లక్ష్మీనారాయణ, ముగ్గురు డైరెక్టర్స్ఈ సమావేశంలో సంఘం అభివృద్ధి గురించి చేనేత సహకార సంఘానికి సంబంధించిన కొత్త బస్టాండ్ పక్కన 18 మడిగలు మరియు వెనుక స్థలం గురించి సమావేశంలో చర్చించడం జరిగింది.

సమస్యలను అన్నిటిని కూడా సభ్యులకు తెలియజేయడం జరిగింది. చేనేత సహకార సంఘం యొక్క వారసత్వపు సభ్యత్వాలు తీసుకొనుటకై తీర్మానించడం అయినది మరియు అన్ని గ్రామాలు తిరిగి వారసత్వ సభ్యులను చేర్చుకొని సంఘాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అందరు సభ్యులు సహకరిస్తామని తమ వంతు కర్తవ్యం గా బాధ్యతలను నిర్వహిస్తామని సభ్యులందరూ చేనేత సహకార సంఘ రక్షణకై ముందు ఉంటామని తెలపడం జరిగింది. హ్యాండ్లూమ్ వీవర్స్ కోపరేటివ్ సొసైటీ ఏడి త్వరలోనే కామారెడ్డికి వచ్చి సంఘ సమస్యలను కూడా పరిష్కరిస్తామని తెలపడం జరిగింది. ఇట్టి సమావేశం మధ్యాహ్నము 12 గంటలకు మొదలై సాయంత్రం ఐదు గంటలకు ముగియనైనది.


## రంగంపేట్ ఎంపీపీ ఎస్ స్కూల్‌లో ఉల్లాస్ పరీక్షలు



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా రంగంపేట్ గ్రామ పరిధిలోని ఎంపీపీ ఎస్ స్కూల్‌లో ఉల్లాస్ పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ పరీక్ష కేంద్రానికి జిల్లా ఆఫీస్ నుండి ఏపిఎం రాజేందర్ పర్యవేక్షించడం జరిగింది. సిసి అబ్బ లింగం ఆధ్వర్యం లో ఈ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ ఉల్లాస్ పరీక్ష రాయడానికి 25 మంది సభ్యులు హాజరు కావడం జరిగింది. అలాగే వివో ఏ లు మమత , గ్రామ సంఘం అధ్యక్షులు స్వప్న , గ్రామ సర్పంచ్ సాలెహా సుల్తానా తదితరులు పాల్గొని పరీక్షల నిర్వహణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతను పెంపొందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు పరిశీలించారు.

## హాఫ్ మారథాన్లో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ప్రతిభ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి దండాబోయిన (రేకుల) నరేంద్ర ఆదివారం కరీంనగర్ లో నిర్వహించిన 21కే హాఫ్ మారథాన్లో ప్రతిభ కనబరిచారు. 21.1 కిలోమీటర్ల పరుగును 1: 57 నిమిషాల్లో పూర్తి చేసి ఫినిషర్ పతకం సాధించారు. వ్యాయామం ఆరోగ్యానికి ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ నిత్యం నడక, పరుగు దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. తదుపరి వారిని అందరూ పలువురు అభినందించారు,



# జెన్ జీ ఉద్యమానికి భగత్ సింగ్ ఏ ఆదర్శం

వ్యాసకర్త
**ఆర్. అరవింద్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి)** భారత ప్రజల మనసుల్లో భగత్ సింగ్, అతని సహచరుల పేర్లు శాశ్వతంగా నాటుకుపోయాయి. ఆనాటి అనేక మంది నాయకులు ప్రజల నుంచి గౌరవం, సానుభూతి పొందినప్పటికీ, భగత్ సింగ్ పట్ల ప్రజల్లో ఏర్పడిన లోతైన సానుభూతి, సంఘీభావం ప్రత్యేకమైనది. భగత్ సింగ్ అంటేనే చేతిలో తుపాకీ పట్టుకుని, నోరూరి మీసాల వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన యువ విప్లవకారుడి రూపం మన కళ్లముందు కనిపిస్తుంది.

### భగత్ సింగ్ తొలి ప్రభావం...!

భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న లైయల్‌పూర్ జిల్లా బంగా గ్రామంలో విద్యావతి, కిషన్ సింగ్ దంపతులకు జన్మించాడు. భగత్ సింగ్ కుటుంబం మొత్తం దేశభక్తి భావాలతో నిండి ఉంది. బ్రిటిష్ ప్రభుత్వం విధించిన అధిక శిస్తు, కాలువ పన్నులకు వ్యతిరేకంగా ఆయన మామయ్య అజిత్ సింగ్ నాయకత్వం వహించారు. జాతీయ ఉద్యమ కాలంలో ఆయన జైలుకు కూడా వెళ్లారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు జాతీయ ఉద్యమంలో పాల్గొన్న అనేక విషయాలు భగత్ సింగ్ బాల్యంలోనే ఆయన మనసులో బలంగా నాటుకుపోయాయి.అలా సహజంగానే దేశభక్తి భావజాలం వైపు భగత్ సింగ్ అడుగులు వేశాడు. అయితే ఆ దేశభక్తి కేవలం బ్రిటిష్ పాలనను వ్యతిరేకించడానికే పరిమితం కాలేదు. తరువాత కాలంలో అది సామాజిక సమానత్వం, దోపిడీ నిర్మూలన, ప్రజల విముక్తి వంటి విస్తృత ఆలోచనల వైపు అభివృద్ధి చెందింది.

### గదర్ తిరుగుబాటు..!

1913లో అమెరికాలో భారతీయ వలసదారులు గదర్ పార్టీని ఏర్పాటు చేశారు. సోహన్ సింగ్ భక్నా అధ్యక్షుడిగా, లాలా హర్‌దయాల్ ప్రధాన నిర్వాహకుల్లో ఒకరిగా ఉన్నారు. పంజాబ్‌కు చెందిన వలసదారులు ఇందులో పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ, ఈ ఉద్యమం మత పరమైన పరిమితులను దాటి బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య లక్ష్యంతో పనిచేసింది. గదర్ సంస్థలో మతాన్ని వ్యక్తిగత విషయంగా చూడాలనే ధోరణి కూడా కనిపించింది.గదర్ ఉద్యమంపై బ్రిటిష్ ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధం ప్రయోగించింది. లాహోర్ కుట్ర కేసులు, గదర్ ఉద్యమకారులపై జరిగిన విచారణలు, శిక్షలు పంజాబ్‌లో తీవ్ర ప్రభావం చూపాయి.
భగత్ సింగ్ పాఠశాలలో చదువుకుంటున్న సమయంలోనే పంజాబ్‌కు చెందిన ప్రముఖ విప్లవకారుడు కర్తార్ సింగ్ సరాభా ప్రభావం ఆయనపై పడింది. మహారాష్ట్రకు చెందిన విష్ణు గణేష్ పింగ్లే వంటి గదర్ ఉద్యమకారుల పోరాటం కూడా ఆయన తరం విప్లవకారులపై ప్రభావం చూపింది. కర్తార్ సింగ్ సరాభా ఫొటోను భగత్ సింగ్ తన వద్ద ఉంచుకునేవాడని ఆయన జీవిత చరిత్రకు సంబంధించిన రచనల్లో ప్రస్తావనలు ఉన్నాయి. 1919 ఏప్రిల్ 13న అమృత్‌సర్‌లో జరిగిన జలియన్‌వాలాబాగ్ మారణకాండ భగత్ సింగ్‌పై తీవ్ర ప్రభావం చూపింది. బ్రిటిష్ పాలనలో ప్రజలపై జరుగుతున్న అణచివేతను ప్రత్యక్షంగా అర్థం చేసుకునేలా చేసిన సంఘటనల్లో అది ఒకటి. ఆ ఘటన ఆయనలోని పోరాట స్ఫూర్తిని మరింత బలపరిచింది.

### నాటి భగత్ సింగ్ రూపమే ఈనాటి జెన్ జీ ఉద్యమమా...?

నాటి యువత ప్రశ్నించింది. ఎదిరించింది. పోరాడింది. స్వేచ్ఛ కోసం తన జీవితాన్నే త్యాగం చేసింది. నేటి జెన్ జీ యువతలో కూడా ప్రశ్నించే తత్వం, అన్యాయాన్ని ప్రశ్నించాలనే ఆలోచన, తమ భవిష్యత్తుపై ఆందోళన కనిపిస్తున్నాయి.విద్య, వైద్యం, ఉపాధి వంటి ప్రాథమిక అంశాలు ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్నాయి. విద్యార్థులు తమ విద్యా హక్కుల కోసం, యువత ఉపాధి కోసం, రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం వివిధ సందర్భాల్లో ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. ఈ తరహా ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వానికి భగత్ సింగ్ జీవితం ఒక చారిత్రక స్ఫూర్తిగా నిలుస్తుంది.విద్యార్థులు, రైతులు, యువత కలిసి తమ సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో గొంతెత్తడం మన దేశ ప్రజాస్వామ్య చరిత్రలో కొత్త విషయం కాదు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో కూడా విద్యార్థులు, కార్మికులు, రైతులు, యువత వివిధ రూపాల్లో ఉద్యమాల్లో భాగస్వాములయ్యారు. ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారికి ఫలితం కావాలి. యువతకు ఉద్యోగాలు కావాలి. యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ, గౌరవప్రదమైన ఉపాధి అవకాశాలు కావాలి.

### అధ్యయనశీలి భగత్ సింగ్...!

భగత్ సింగ్ కేవలం తుపాకీ పట్టుకున్న విప్లవకారుడు మాత్రమే కాదు. ఆయన ఒక అధ్యయనశీలి. ఏ అంశాన్నైనా లోతుగా అధ్యయనం చేయడం, చర్చల్లో పాల్గొనడం, వివిధ రాజకీయ సిద్ధాంతాలను అర్థం చేసుకోవడం ఆయన వ్యక్తిత్వంలో ముఖ్యమైన లక్షణాలు. 1925 నుంచి 1928 మధ్య కాలంలో భగత్ సింగ్ విపరీతంగా పుస్తకాలు చదివాడు. రష్యా విప్లవం, సోవియట్ యూనియన్, సామ్యవాద ఆలోచనలు, ప్రపంచ విప్లవ ఉద్యమాలపై ఆయన అధ్యయనం చేశాడు. కారల్ మార్క్స్, లెనిన్ తదితరుల రచనలను చదివాడు. ఉరిశిక్షకు ముందు కూడా మార్క్స్ రచనలు చదివినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.అందుకే భగత్ సింగ్‌ను కేవలం త్యాగానికి ప్రతీకగా మాత్రమే చూడటం సరిపోదు. ఆయనలోని అధ్యయనం, ప్రశ్నించే తత్వం, శాస్త్రీయ ఆలోచన, సామాజిక సమానత్వంపై ఉన్న దృక్పథాన్ని కూడా నేటి యువత అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

### 2.0 జెన్ జీ ఉద్యమానికి సిద్ధమైందా....?

నేడు యువత ప్రశ్నించే తత్వాన్ని కోల్పోకుండా తమ భవిష్యత్తు గురించి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఓటు హక్కు, విద్యా హక్కు, ఉపాధి హక్కు, సామాజిక న్యాయం వంటి అంశాలపై యువతకు అవగాహన అవసరం.ప్రస్తుతం దేశంలో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కూడా కొనసాగుతోంది. ఎన్నికల సంఘం ప్రకారం సర్ ఉద్దేశం అర్హులైన ఓటర్లు జాబితాలో ఉండేలా చూడటం, అనర్హులైన




పేర్లను తొలగించడం. అదే సమయంలో అర్హులైన ఓటర్లు ఎవరూ జాబితా నుంచి తప్పిపోకుండా చూడటం కూడా కీలకం.నాడు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి యువ విప్లవకారులు తమ కాలంలోని అన్యాయాలను ప్రశ్నించారు. నేడు యువత తన భవిష్యత్తు, విద్య, ఉపాధి, సామాజిక సమానత్వం వంటి అంశాలపై చైతన్యంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో నిరుద్యోగం, నైపుణ్యాల కొరత, విద్యకు దూరంగా ఉన్న యువత వంటి సమస్యలు తీవ్రంగా చర్చించబడుతున్నాయి. అయితే "దేశవ్యాప్తంగా తొమ్మిది కోట్ల మంది పని లేక, చదువు లేక, శిక్షణ లేక ఉన్నారు" అనే సంఖ్యను గణాంకంగా పేర్కొనడానికి స్పష్టమైన మూలాధారం అవసరం. అందువల్ల ఆధారం లేకుండా ఖచ్చితమైన సంఖ్యను పేర్కొనకుండా, యువతలో ఉపాధి మరియు నైపుణ్యాల సమస్యను విస్తృతంగా ప్రస్తావించడం సముచితం.యువత పెద్ద ఎత్తున ఉపాధి కోసం, విద్యా అవకాశాల కోసం వివిధ ప్రాంతాల్లో ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు నిర్వహిస్తోంది. పాలిటెక్నిక్ విద్యార్థుల నుంచి విశ్వవిద్యాలయ విద్యార్థుల వరకు అనేక వర్గాలు తమ విద్యా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తున్నాయి. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, అందరికీ సమానమైన విద్య అందించడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలు నేటి సమాజం ముందున్న ముఖ్యమైన ప్రశ్నలు. భగత్ సింగ్‌కు నిజమైన నివాళి అంటే ఆయన ఫొటోకు పూలమాల వేయడం మాత్రమే కాదు. ఆయనలోని అధ్యయనశీలతను, ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ ఆలోచనను, స్వేచ్ఛ--సమానత్వం కోసం ఆయన చేసిన త్యాగాన్ని అర్థం చేసుకోవడం. అందరికీ విద్య, అందరికీ ఉపాధి, సామాజిక సమానత్వం, దోపిడీ లేని సమాజం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పనిచేయడం నేటి తరానికి ముందున్న ముఖ్యమైన కర్తవ్యాల్లో ఒకటి.నాటి భగత్ సింగ్ యువతకు ఇచ్చిన గొప్ప సందేశం --- ప్రశ్నించాలి, చదవాలి, ఆలోచించాలి, సమాజాన్ని అర్థం చేసుకోవాలి. ఆ స్ఫూర్తిని నేటి తరం తన కాలంలోని సమస్యలను అర్థం చేసుకోవడానికి ఉపయోగించుకోవాలి.

# గుఱ్ఱం జాషువా జయంతి

**చీత్కారం నుంచి సత్కారం వైపు...!**
**సెప్టెంబర్ 28: గుర్రం జాషువా జయంతి**
**గుమ్మడి లక్ష్మీ నారాయణ,సామాజిక రచయిత**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27(ప్రజా జ్యోతి)**
దళిత జనోద్ధారకుడు, నవయుగ చక్రవర్తిగా సాహితీ లోకాన వెలుగొందిన కీ. శే. గుర్రం జాషువా బాల్యం నుండి అనేక కష్టాలు, అవమానాలతో సహజీవనం చేశారు. ఆ సందర్భాలనే అనుకూల శక్తిగా మార్చుకొని ఛీత్కారాల స్థానే ఆయన కలం నుంచి జాలువారిన సాహిత్యం ఆయన్ను 'సుకవి' గా కీర్తించాయి. తన నిస్వార్థ జీవితంలో ఒడిదొడుకులు, సంఘర్షణల నుండి కుల వివక్ష, అంటరాని తనం వంటి దురాచారాలను ఎదుర్కొంటూనే మరెవ్వరూ ఆ నీచస్థితికి గురికావద్దని తన కవిత్వం, రచనల ద్వారా – పౌర సమాజానికి కనువిప్పు కలిగించిన గొప్ప మానవతావాది. పూర్వ ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండ మండలం చాట్రగడ్డపాడులో 1895, సెప్టెంబర్ 28న గుర్రం వీరయ్య, లింగమాంబ దంపతులకు జన్మించిన సుపుత్రుడు.
జాషువా తల్లి కులాంతర వివాహం చేసుకోవడంతో బడిలో తోటి పిల్లలు మొదలుకుని సమాజంలో అనేక మూఢాచారాలతో కూడిన అవమానాలు, ఛీత్కారాలు చవిచూశాడు. అగ్రవర్ణ పిల్లలు కులం పేరుతో దూషిస్తే ఆ కాలంలోనే తిరగబడి చితక్కొట్టడం చూస్తే, నేటి నవీన సమాజంలో మార్పు కోరే ఆ కసితోనో, ప్రేరణతోనో " కులమతాలు గీచుకున్న గీతలుజొచ్చి....తరుగు లేదు విశ్వనరుడ నేను" పద్యకవిత్వం చేసాడు. దళితుడైతేనేమీ జాషువా పట్టువిడవకుండా కులాంతరాలను ఛేదించే కవిశేఖరుడై తన కవితాబలంలో విశ్వనరుడుగా తెలుగు కవుల్లో విశిష్ట స్థానం పొందిన ఆధునిక కవి. అంటరాని కులంగా ముద్రపడిన నిమ్న వర్గంలో పుట్టి అనేక అవమానాలెదురైనా ఆ సందర్భాలకు ధీటుగా జషువా తన కవిత్వాన్ని మహోన్నత ఆయుధంగా మలుచుకొని మూఢాచారాలపై విరుచుకుపడ్డాడు. వినుకొండలో జరిగిన ఒక అష్టావధాన కార్యక్రమంలో పద్యాలు చదువుతూ జాషువా కులవివక్షను ఎదుర్కొన్నాడు. ఛీత్కారాలు ఎదురైన చోటే మనోచేతనతో సుకవిగా సత్కారాలు పొందడమనేది జాషువా పూర్వజన్మ సుకృతం ! తాను నమ్మిన గురువులు – పేదరికం, కుల మత భేదం. మొదటిది సహనాన్ని నేర్పితే, రెండోది ఎదిరించే శక్తిని పెంచిందని విశ్వసిస్తాడు. ఇది నేటి పౌర సమాజంలో అసమానతలను తొలగించి , కుల మతరహిత భారతదేశంగా రూపు దిద్దుకోవడానికి ఉపకరిస్తాయి.





### "ప్రతిమెల పెండ్లి సేయుటకు వందలవేలు..... భాగ్యహీనుల క్షుత్తులారునే "

పద్యంలో పెళ్ళిళ్ళు, పండుగలు , కర్మకాండల పేరిట మితిమీరిన దుర్వినియోగం తగదని అలా అధిక ధనం ఖర్చు పెట్టే సమాజాన్ని తీవ్రంగా నిరసించాడు. విచ్చలవిడి ధనంతో దేవుని పెళ్లిళ్లు, పండుగల్లో ఆర్భాటాలు చేసే ఈ భూమిపై పేదవారి ఆకలి పారద్రోలడానికి ఒక మెతుకు కూడా విదల్చని కఠినాత్ములపై విరుచుకుపడ్డాడు జాషువా. దీని ఫలితమే కొన్ని స్వచ్ఛంధ సేవా సంస్థలు సమాజంలో ఆర్థిక-హార్థిక సహాయాలకు పూనుకోవడం గొప్ప పరిణామం. రాజు జీవించే రాతి విగ్రహములందు సుకవి జీవించే ప్రజల నాలుకల యందు అంటూ... రాజ్యాధినేతను కవితో పోల్చుతూ రాజు సుపరిపాలన రాతి విగ్రహాలకు పరిమితమైతే, కవి నిత్యం జనం మదిలో మెదులుతుంటాడని జాషువా స్వీయ రచనల ద్వారా సమాజంలో మార్పు ఆశించాడు. జాషువా కవిత్వం లోని దయ, కరుణ , సానుభూతి తొణికిసలాడటాన్ని గ్రహించిన కవిసామ్రాట్ విశ్వనాధ సత్యనారాయణ జాషువాను ఒక 'మధురకవి' గా వర్ణించాడు.జాషువా రచనల్లో గబ్బిలం, ఫిరదౌసి, గిజిగాడు, ముంతాజ్ మహల్, క్రీస్తుచరిత్ర ముఖ్యమైనవి. గిజిగాడు, గబ్బిలం ఉత్తమ విలువలతో కూడిన సందేశాత్మక కథావస్తువులు. గిజిగాడు పక్షులు అందమైన గూడు పేర్చుకునే తీరుకు అనుసరిస్తూ – జనులు స్వయం కృషితో జీవితాన్ని అనుభవించాలనే భావన హర్షించదగినది. సృష్టిలో ప్రతి ప్రాణి వైవిధ్యమైనప్పుడు గబ్బిలాలను అపశకునంగా భావించడం తగదని, అవి మానవులకు జరుగబోయే పరిణామాలను పసిగట్టే ఇంద్రియ శక్తితో ఆవాసాల్లోకి అడుగిడతాయన్న సంగతి గబ్బిలం ద్వారా తెల్పిన కవిదిగ్గజం జాషువా. ఉపాధ్యాయునిగా, రేడియో ప్రవక్తగా, శాసన మండల సభ్యునిగా అమూల్య సేవలందించారు. 'క్రీస్తు చరిత్ర'కు గాను కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి (1964 ) అందుకున్నాడు. 'కళాప్రపూర్ణ' సత్కారంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి "పద్మభూషణ్" (1970) బిరుదు పొందారు. తెలుగు అకాడమీ పేరిట ఏర్పడిన 'జాషువా పరిశోధక కేంద్రం' (2012) నేడు సాహిత్యకారులకు విశిష్ట సాహిత్య పురస్కారాలను అందించే వేదికగా మారింది. సమాజ అంతరాలను, స్వీయ అనుభవాలను చవిచూస్తూనే గొప్ప సాహితీ వేత్తగా పీడిత బహుజన కవిగా జాషువా ఎదగడం చూసైనా నేటి సమాజానికి, సాహితీ రంగానికి నిండైన స్ఫూర్తి కలగాలి.

## ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

-రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా??సిద్ధం.ఉజ్వల్ రెడ్డి
జహీరాబాద్‌లో ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల ప్రచార ర్యాలీ



**జహీరాబాద్ :** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం శ్రామిక వర్గం, ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని ఆర్టీసీ యూనియన్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని ఘర్ ధాబా నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రచార ర్యాలీలో తెలంగాణ ఆర్టీసీ యూనియన్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొంతు రామ్మోహన్, ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘాల నూతన అధ్యక్షులు మొగుళ్ళ రాజి రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ అశ్వత్థామ రెడ్డి కలిసి డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల సుదీర్ఘకాల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే పోరాటాల అనుభవం ఉన్న బొంతు రామ్మోహన్ నేతృత్వంలో జలమండలి ఎన్నికల్లో విజయం సాధించిన రీతిలోనే, రాబోయే ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాలు ఘనవిజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి. నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యూనూస్, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, జమిలాలోద్దిన్, జావిద్,అరుణ్ కుమార్,నిజాం,ఖదీర్,అతిక్,సీడీసీ డైరెక్టర్ మల్లారెడ్డి,సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,ఇమామ్ పటేల్,బర్కత్ మరియు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగ, కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## పాల్వంచ పట్టణం కాపు సంఘం సీనియర్ నాయకులు

**ఎడవల్లి కృష్ణ గారి స్వగృహంలో ఎడవెల్లి కృష్ణ గారు వై ఆర్ నాయుడు గారు (డిష్ నాయుడు) నూకల రంగారావు గార్ల ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టా పురుషోత్తం గారికి ఘన సన్మానం**




**భద్రాద్రి కొత్తగూడెం :** పాల్వంచ పట్టణం కాపు సంఘం సీనియర్ నాయకులు కృష్ణ గారు స్వగృహంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు ఎడవల్లి కృష్ణ గారు వై ఆర్ నాయుడు గారు (డిష్ నాయుడు) మరియు నూకల రంగారావు గార్ల ఆధ్వర్యంలో కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టా పురుషోత్తం గారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ కార్పొరేటర్లు భీమా శ్రీధర్ రావి రాంబాబు గారు కాపు సంఘం రాష్ట్ర నాయకులు బాపట్ల మురళి గారు మల్లేష్ గారు తోట రామకృష్ణ గారు బోసు బాబు గారు జొన్నాడ కృష్ణ రామదాసు రాము అనిల్ కృష్ణారావు అంజయ్య గిరి గాంధీ గారు సాంబశివరావు గారు తదితరులు పాల్గొని పుట్టా పురుషోత్తం గారికి ఘన సన్మానం చేశారు

## సెయింట్ జోసెఫ్ కో కేథడ్రాల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం



**ఖమ్మం :** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గలగుట్టలబజార్ అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఖమ్మం చర్చి సెయింట్ జోసెఫ్ కో కేథడ్రాల్ గుట్టల బజారు నందు మొక్కలుబహుకరించిన సంగస్తులు కు మరియు వారితోపాటు మొక్కలు నాటిన రెవరెండ్ ఫాదర్ తలపనేని అంతోని ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లు నాటి మానవాళి మనుగడకు దోహదపడాలని ఫాదర్ అన్నారు ఈ కార్యక్రమంలో సుపీరియర్ సిస్టర్ సుందరి సిస్టర్స్ ఎం ప్రసాద్ కమిటీ సభ్యులు పెద్దలు స్త్రీలు పురుషులు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# బిజినెస్

## ఇంటి కోసం ఎంత?

### అర్హత, మారిన నిబంధనలు ఏమిటి?

ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) సభ్యులు ఇంటి సంబంధిత అవసరాల కోసం తమ ఈపీఎఫ్ ఖాతా నుంచి నగదును ఉపసంహరించుకోవచ్చు. ఇటీవలి ఈపీఎఫ్‌వో మార్గదర్శకాల ప్రకారం.. సభ్యత్వం పొంది ఏడాది దాటితే అందుబాటులో ఉన్న మొత్తం నిధిలో నిబంధనలకు లోబడి 75 శాతం వరకు వెనుకకు తీసుకోవచ్చు. ఈ సొమ్మును ఇంటి కొనుగోలు, నిర్మాణం, మరమ్మతులు, నవీకరణ, ఇప్పటికే ఉన్న గృహ రుణాన్ని తీర్చేందుకు వాడుకోవచ్చు. అలాగే ఈపీఎఫ్‌వో సంస్కరణల్లో భాగంగా మారిన నిబంధనల ప్రకారం ఈపీఎఫ్ సభ్యులు తమ ఉద్యోగ జీవితకాలంలో గరిష్ఠంగా ఐదుసార్లు ఇంటి కోసం నగదు ఉపసంహరణలు చేసుకోవచ్చు.



### సరళతర విధానం

గతంలో ఉన్న 13 రకాల పాక్షిక ఉపసంహరణ నిబంధనలను ఇప్పుడు ఒకే సమగ్రమైన, సరళీకృత విధానంలోకి విలీనం చేశారు. మునుపు సభ్యుడు నగదు ఉపసంహరించుకుంటే ఉద్యోగి చందా, వడ్డీ ఆదాయంలో నుంచి మాత్రమే వచ్చేది. ఇప్పుడు సంస్థ చెల్లించే చందాలో నుంచి కూడా నగదును ఇస్తుండటం గమనార్హం. దీంతో మరింత నగదు చేతికి అందుతున్నది. అలాగే అనారోగ్యంబారినపడ్డ సభ్యులు వైద్య ఖర్చుల నిమిత్తం ఉపసంహరణలకు దరఖాస్తు చేసుకుంటే ఎలాంటి పరిమితులూ లేవు. మిగతా అవసరాలకు మాత్రం పరిమితులున్నాయి.

### మిగతా అవసరాల్లో..

వైద్య ఖర్చులు: వ్యక్తిగత లేదా కుటుంబ సభ్యుల వైద్య ఖర్చుల కోసం ఈపీఎఫ్ సభ్యులు ఖాతా నుంచి నగదును ఎన్నిసార్లైనా తీసుకోవచ్చు. అయితే ఈ మేరకు వర్తించే ఈపీఎఫ్ నిబంధనలకు లోబడి క్లెయిమ్‌ల పరిష్కారం ఉంటుంది. చదువుల ఫీజులు: తమ లేదా పిల్లల చదువు ఖర్చుల కోసం కూడా ఈపీఎఫ్ నగదును వెనుకకు తీసుకోవచ్చు. సభ్యత్వం కాలవ్యవధిలో 10సార్లు ఈ అవకాశం ఉంటుంది.

పెండ్లి కోసం: తమ లేదా అర్హులైన కుటుంబ సభ్యుల వివాహ ఖర్చుల నిమిత్తం సభ్యులు ఈపీఎఫ్ సొమ్మును తీసుకోవచ్చు. అయితే సభ్యత్వకాలంలో ఇందుకు ఐదుసార్లు మాత్రమే వీలున్నది.

ఇతరాలు: కేంద్ర ట్రస్టీల బోర్డు ప్రకటించిన ప్రత్యేక పరిస్థితుల్లోనూ ఈపీఎఫ్ అడ్వాన్స్‌ల కోసం సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఒక ఆర్థిక సంవత్సరంలో రెండుసార్లు మాత్రమే ఇందుకు అవకాశం ఉంటుంది.

హౌసింగ్ కోసం ఈపీఎఫ్ అడ్వాన్స్ ఎంత?
ప్రస్తుత ఈపీఎఫ్‌వో నిబంధనల ప్రకారం సభ్యులు తమ బ్యాలెన్స్‌లో 75 శాతం వరకు తీసుకోవచ్చు

అవసరాలు
ఇల్లు, ఫ్లాట్ లేదా స్థలం కొనుగోలుకు ఇంటి నిర్మాణానికిగృహ రుణం తీర్చడానికిమరమ్మతులు, ఇల్లు నవీకరణకు

అర్హత
ఈపీఎఫ్ సభ్యత్వం వచ్చిన 12 నెలల తర్వాత అర్హులు

ఎన్నిసార్లు?
సభ్యత్వ కాలంలో గరిష్ఠంగా ఐదుసార్లు
ఈపీఎఫ్‌వో మెంబర్ పోర్టల్ ద్వారా ఫామ్ 31 సమర్పించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు

# ఎన్‌పీ ఎస్ స్వస్థ్య స్కీమ్


## పీఎఫ్ఆర్డీఏ కొత్త మార్గదర్శకాలివే

పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ).. నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్) కింద ఎన్‌పీఎస్ స్వస్థ్య కోసం ఇటీవల కార్యాచరణ మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ పథకం ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలతో రిటైర్మెంట్ సేవింగ్స్‌కు పెద్దపీట వేస్తున్నది. అందుకే ఓ సూపర్ టాప్-అప్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తప్పనిసరి. ఎన్‌పీఎస్‌కు అర్హత ఉన్నవారు ఎవరైనా పీఎఫ్ఆర్డీఏ షరతులు, మార్గదర్శకాలకు లోబడి ఎన్‌పీఎస్ స్వస్థ్యలో చేరవచ్చు. ఇందులో రెండు భాగాలుంటాయి. ఒకటి పెట్టుబడి ఖాతా, మరొకటి బీమా పాలసీ ఉంటాయి.

తొలి చందా తప్పనిసరిగా మొదటి సంవత్సరం బీమా ప్రీమియంను కవర్ చేసేలా ఉండాలి. ఎన్‌పీఎస్ స్వస్థ్య ఖాతాలో ఏటా కనీసం రూ.1,000 పెట్టుబడి పెట్టాలి. పెట్టుబడి కోసం చందా చెల్లించే ప్రతిసారి మీ ఖాతాకు కనీసం రూ.10 పెంచుకుంటూపోవాలి.

18-40, 40-60, 60-70 ఏండ్లవారికి వేర్వేరు ప్రీమియంలు. ప్రీమియం, పాలసీ షరతులకు లోబడి 85 ఏండ్లదాకా పొడిగించుకోవచ్చు. అలాగే హెల్త్ బెనిఫిట్ అడ్మినిస్ట్రేటర్ కోసం రూ.200 వార్షిక నిర్వహణ చార్జీ చెల్లించాలి. పన్నులు అదనం.

రూ.1 లక్ష, రూ.5 లక్షలు, రూ.10 లక్షలు, రూ.30 లక్షల ఆరోగ్య బీమా ఆప్షన్లుంటాయి. వీటికి ప్రీమియంలు వరుసగా రూ.10,000, రూ.50,000, లక్ష రూపాయలు, రూ.3 లక్షలుగా ఉంటాయి. కనీస కార్పస్ రూ.25,000.




పేర్కొన్న వైద్య ఖర్చుల కోసం పాక్షిక ఉపసంహరణలకు వీలుంటుంది. హెల్త్‌కేర్ విత్‌డ్రాయల్స్ కోసం ఎలాంటి వెయింటింగ్ పీరియడ్ ఉండదు. సాధారణ, ప్రీమెచ్యూర్ ఎగ్జిట్‌లతోపాటు, నగదు చెల్లించకపోతే, సబ్‌స్క్రైబర్ చనిపోతే ఎన్‌పీఎస్ స్వస్థ్య ఖాతా క్లోజ్ అవుతుంది.

స్టాండర్డ్ పాలసీలో ఫ్యామిలీ ఫ్లోటర్ కింద సబ్‌స్క్రైబర్‌తోపాటు, వారి భాగస్వామి, ఇద్దరు సంతానానికి (పిల్లలు) ఆరోగ్య బీమా కవరేజీ ఉంటుంది. సబ్‌స్క్రైబర్ తల్లిదండ్రులకు మాత్రం వర్తించదు.

# నయా 'ఎఫ్‌డీ' క్రెడిట్ కార్డ్

ఎస్బీఐ కార్డ్ ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) ఆధారిత సెక్యూర్డ్ క్రెడిట్ కార్డులను పరిచయం చేసింది. ఎస్బీఐ యోనోపై ఇవి అందుబాటులో ఉంటాయి. కావాలనుకునే ఖాతాదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక వీటిలో ఎలైట్, ప్రైమ్, సింప్లీక్లిక్, సింప్లీసేవ్ అనే నాలుగు రకాల కార్డులున్నాయి. అయితే ఎలైట్, ప్రైమ్ కార్డులు ప్రీమియం కార్డ్ ఆప్షన్లుగా ఉన్నాయి. అలాగే ఆన్‌లైన్ షాపింగ్ ప్రయోజనాలను కొరుకునేవారి కోసం సింప్లీక్లిక్, రోజువారి ఖర్చులు-ఆదా ప్రయోజనాల కోసం సింప్లీసేవ్ కార్డులను రూపొందించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)లో ఎఫ్‌డీ ఖాతా ఉన్నవారు ఎస్బీఐ యోనో యాప్ ద్వారా ఈ సెక్యూర్డ్ అడ్వాంటేజ్ ఎస్బీఐ కార్డ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తిగా పేపర్‌లెస్ అప్లికేషన్ ఇది. అంతా ఆన్‌లైన్‌లోనే జరిగిపోతుంది. ఇక మీరు తీసుకునే క్రెడిట్ కార్డుకు సెక్యూరిటీగా మీ ఎఫ్‌డీ ఉంటుంది. కాబట్టి రెగ్యులర్ అన్‌సెక్యూర్డ్ క్రెడిట్ కార్డుకు ఇది పూర్తిగా భిన్నం. సంప్రదాయ క్రెడిట్ కార్డులను బ్యాంకులు.. ఆయా కస్టమర్ల క్రెడిట్ స్కోర్, ఆదాయం, రుణ చెల్లింపుల చరిత్ర, ఇతరత్రా అర్హతల ఆధారంగా ఇస్తాయి. అయితే ఈ సెక్యూర్డ్ క్రెడిట్ కార్డుల మంజూరుకు ఇందులో దేన్ని కూడా బ్యాంకులు చూడవు. మీరు చేసే ఎఫ్‌డీనే హామీగా మీకు ఈ క్రెడిట్ కార్డ్ వస్తుంది మరి. అయితే మీ ఎఫ్‌డీ ఆధారంగానే క్రెడిట్ కార్డ్ ఖర్చుల పరిమితి ఉంటుంది.



# గిల్, కోహ్లీ షో

## తొలి వన్డేలో భారత్ ఘనవిజయం

సెంచరీలతో కదం తొక్కిన ప్రస్తుత, మాజీ సారథులు

మెరిసిన కుల్‌దీప్.. గ్రీవ్స్ పోరాటం వృథా

**తిరువనంతపురం:** వన్డే ప్రపంచకప్ సన్నాహకాలను భారత్ ఘనంగా ఆరంభించింది. సొంతగడ్డపై వెస్టిండీస్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడుతున్న భారత్.. ఆదివారం తిరువనంతపురం వేదికగా జరిగిన తొలి వన్డేలో ప్రత్యర్థిపై 8 వికెట్ల తేడాతో భారీ విజయాన్ని నమోదుచేసింది. 'ఛేదనలో మొనగాడు' విరాట్ కోహ్లీ (88 బంతుల్లో 10 ఫోర్లు, 9 సిక్స్‌లతో 139 నాటౌట్) కెరీర్‌లో 86వ (మూడు ఫార్మాట్లలో కలిపి) సెంచరీతో చెలరేగిన వేళ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (108 బంతుల్లో 13 ఫోర్లు, 1 సిక్స్‌తో 110) సారథిగా రెండో శతకాన్ని బాదడంతో విండీస్ నిర్దేశించిన 296 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా 41.4 ఓవర్లలోనే రెండు వికెట్లే కోల్పోయి ఛేదించింది. మొదట కరీబియన్ జట్టుకు జస్టిన్ గ్రీవ్స్ (108 బంతుల్లో 12 ఫోర్లతో 101) సెంచరీ చేయగా జాన్ క్యాంప్‌బెల్ (62), అమిర్ జాంగూ (53 నాటౌట్) రాణించడంతో 295/7 స్కోరు చేయగల్గింది. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ (4/40)కు నాలుగు వికెట్లు దక్కాయి. అతడికే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈనెల 30న గువాహతి వేదికగా రెండో వన్డే జరుగుతుంది.

### తాజా, మాజీ కెప్టెన్ల జోరు

భారత టాపార్డర్ జూలు విదిల్చడంతో విండీస్ లక్ష్యం ఏమాత్రమూ సరిపోలేదు. తన మాజీ సారథులు రోహిత్ శర్మ (32), కోహ్లీతో కలిసి ప్రస్తుత కెప్టెన్ గిల్ రెచ్చిపోయాడు. ఇన్నింగ్స్‌ను నెమ్మదిగా ఆరంభించినా క్రీజులో కుదురుకున్నాక రోహిత్, గిల్ జోడీ జోరందుకోవడంతో ఆతిథ్య జట్టుకు శుభారంభమే దక్కింది. ఫోర్డే, అల్జారీ జోసెఫ్ ఓవర్లో డీప్ వికెట్ మీదుగా రోహిత్ కొట్టిన సిక్సర్లు ప్రేక్షకులను అలరించాయి. గిల్ సైతం బౌండరీలతో విరుచుకుపడగా పది ఓవర్లలో భారత్ వికెట్లేమీ నష్టపోకుండా 70 రన్స్ చేసింది. అయితే జోసెఫ్ 12వ ఓవర్లో బంతిని డీప్ స్క్వేర్ లెగ్‌లో ఆడబోయిన హిట్‌మ్యాన్.. ఆండ్రూ చేతికి చిక్కడంతో భారత్ తొలి వికెట్ కోల్పోయింది. అప్పటికే 40ల్లోకి వచ్చిన గిల్.. ఆ తర్వాత




కోహ్లీ అండతో మరింతర రెచ్చిపోయాడు. ఛేజ్ ఓవర్లో సింగిల్ తీసి ఫిఫ్టీ పూర్తిచేశాడు. ఇద్దరూ క్రీజులో సెట్ అయ్యాక విండీస్ బౌలర్లు, ఫీల్డర్లు వారి విన్యాసాలను దగ్గర్నుంచి చూడటం తప్ప వికెట్లు తీయాలన్న ఆలోచనే మరిచిపోయారా? అన్నట్టు వారి ఆట సాగింది. జోసెఫ్ బౌలింగ్‌లో కీపర్ తలమీదుగా సిక్స్‌తో పరుగుల వేట మొదలెట్టిన విరాట్.. 44 పరుగుల వద్ద ఉండగా అతడి బౌలింగ్‌లోనే సిక్స్‌తో అర్ధ శతకాన్ని పూర్తిచేశాడు. ఆ తర్వాత జోసెఫ్ విసిరిన 29వ ఓవర్లో రెండు బౌండరీలు బాదడంతో వన్డేల్లో 'రన్ మెషీన్' 15వేల పరుగుల మార్కును అందుకున్నాడు. ఆ తర్వాతి ఓవర్లోనే భారత అభిమానుల ఆనందాన్ని రెట్టింపు చేస్తూ సీల్స్ ఓవర్లో బౌండరీతో వన్డేల్లో గిల్ 11వ శతకం పూర్తవడమే గాక భారత్ స్కోరూ 200 పరుగులు దాటింది. శతకం పూర్తయ్యాక గిల్ నిష్క్రమణతో 151 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. గిల్ వెళ్లేసరికే 80ల్లోకి వచ్చిన విరాట్.. రుతురాజ్ (13)ను అవతలి ఎండ్‌లో ఉంచి లాంఛనాన్ని ముగించే బాధ్యతలు భుజానికెత్తుకున్నాడు. లాంగాన్‌లో చూడముచ్చటైన సిక్స్‌తో శతకానికి చేరువైన అతడు 94 రన్స్ వద్ద గుడకేశ్ బౌలింగ్‌లో ముందుకొచ్చి మరోసారి లాంగాన్‌లోనే సిక్స్‌తో వన్డేల్లో 55వ సెంచరీని నమోదుచేశాడు. సెంచరీ తర్వాత జోరు పెంచిన కోహ్లీ.. సిక్స్‌లు, ఫోర్లతో లాంఛనాన్ని పూర్తిచేశాడు.

### గ్రీవ్స్ రాణించినా..

విండీస్ ఇన్నింగ్స్‌లో ఆటంతా ఓపెనర్లదే. సిరాజ్, బుమ్రా వంటి ఫ్రంట్‌లైన్ బౌలర్లు లేని భారత బౌలింగ్‌ను క్యాంప్‌బెల్, గ్రీవ్స్ జోడీ ఉతికారేసింది. ఇద్దరూ మొదట్నుంచే దూకుడుగా ఆడటంతో స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. బ్రార్, నితీశ్, ప్రసిద్ధ్.. ఏమాత్రం ప్రభావం చూపకపోయారు. రవీంద్ర జడేజా సైతం నిరాశపరిచాడు. అర్ధ శతకాల తర్వాత ఈ జోడీని 20వ ఓవర్లో ఎట్టకేలకు విడదీసిన కుల్‌దీప్ భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. క్యాంప్‌బెల్ ఔటయ్యాక విండీస్ ఇన్నింగ్స్ గాడి తప్పింది. కార్టీ (13)ని ప్రసిద్ధ్, కెప్టెన్ షై హోప్ (12)ను కుల్‌దీప్ పెవిలియన్‌కు పంపారు. నిలకడగా ఆడిన గ్రీవ్స్.. జడేజా బౌలింగ్‌లో సింగిల్‌తో తన వన్డే కెరీర్‌లో తొలి శతకాన్ని సాధించాడు. కానీ ఆ వెంటనే కుల్‌దీప్ బౌలింగ్‌లో వికెట్ల ముందు బలయ్యాడు. ఆఖర్లో అమిర్ మెరుపులతో పర్యాటక జట్టు మెరుగైన స్కోరు చేసింది.

### కోహ్లీ ఏ 15 వేలు

వన్డేల్లో కోహ్లీ మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. వ్యక్తిగత స్కోరు 57 పరుగుల వద్ద ఉండగా అతడు 15 వేల పరుగుల మైలురాయిని అధిగమించాడు. తద్వారా ఈ ఫార్మాట్‌లో సచిన్ టెండూల్కర్ (18,426) తర్వాత ఈ ఘనత సాధించిన రెండో బ్యాటర్‌గా కోహ్లీ (15,080) రికార్డులకెక్కాడు.

9 ఈ మ్యాచ్‌లో కోహ్లీ కొట్టిన సిక్స్‌లు. ఒక వన్డే మ్యాచ్‌లో ఇన్ని సిక్స్‌లు కొట్టడం అతడికి ఇదే ప్రథమం. శ్రీలం కపై 8 సిక్స్‌లు బాదాడు. 10 వెస్టిండీస్‌పై కోహ్లీ సెంచరీల సంఖ్య. ఒక జట్టుపై అత్యధిక సెంచరీలు చేసిన వారిలో అతడిదే అగ్రస్థానం. గతంలో శ్రీలంకపైనా ఈ ఘనత సాధించాడు. సచిన్, రోహిత్ (ఆస్ట్రేలియాపై 9) తదుపరి స్థానాల్లో ఉన్నారు.

సంక్షిప్త స్కోర్లు

వెస్టిండీస్: 50 ఓవర్లకు 295/7 (గ్రీవ్స్ 101, క్యాంప్‌బెల్ 62, కుల్‌దీప్ 4/40, ప్రసిద్ధ్ 2/60); భారత్: 41.4 ఓవర్లకు 300/2 (కోహ్లీ 139లి, గిల్ 110, ఛేజ్ 1/64, జోసెఫ్ 1/81)

# స్పోర్ట్స్

## అబ్బాయిలకు వెండి.. అమ్మాయిలకు కాంస్యం




**సమర్‌కండ్:** ప్రతిష్టాత్మక చెస్ ఒలింపియాడ్‌లో డిఫెండింగ్ చాంపియన్ హోదాలో బరిలోకి దిగిన భారత్ ఈసారి రజతంతో సరిపెట్టుకుంది. ఆదివారం జరిగిన ఓపెన్ సెక్షన్ ఆఖరి రౌండ్ తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్.. హంగేరితో మ్యాచ్‌ను 2-2తో డ్రాగా ముగించింది. ఉజ్బెకిస్థాన్ జట్టు తమ చివరి మ్యాచ్‌లో 2.5-1.5తో ఉక్రెయిన్‌పై గెలిచి స్వర్ణం నెగ్గింది. ఆ జట్టు ఖాతాలో మొత్తంగా 20 పాయింట్లుండగా భారత్ 18 పాయింట్లతో నిలిచింది. ఇక అమ్మాయిల విభాగంలో 3-1తో చైనాను ఓడించినా కాంస్యంతోనే సంతృప్తి పడాల్సి వచ్చింది. విమెన్స్ కేటగిరీలో చైనాకు గోల్డ్, కజకిస్థాన్‌కు సిల్వర్ దక్కాయి.

## ఒక్కరోజులో మూడు మ్యాచ్‌లా?..

## ఆసియా క్రీడల నిర్వాహకులపై సింధు ఫైర్..!

ఆసియా క్రీడల్లో పతకం గెలవాలనుకున్న పీవీ సింధ కల చెదిరింది. క్వార్టర్ ఫైనల్లో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించిందీ తెలుగు తేజం. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో చెన్ యుఫీ(చైనా) చేతిలో కంగుతిన్న సింధు నిర్వాహకులపై మండిపడింది. ఒక్కరోజులో మూడు మ్యాచ్‌లు ఏంటీ? అసలు ఇదేం షెడ్యూల్? అంటూ ఫైర్ అయిందీ ఒలింపిక్ విజేత. అంతేకాదు కోర్టులో రివ్యూ కెమెరాలు లేకపోవడాన్ని కూడా సింధు తప్పుపట్టింది. జపాన్‌లోని ఐచీ నగోయలో జరుగుతున్న 18వ ఆసియా క్రీడల్లో పీవీ సింధు పోరాటం ముగిసింది. మహిళల సింగిల్స్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన సింధు క్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగింది. ఆదివారం చైనా షట్లర్ చెన్ యుఫీపై 21-11తో తొలి సెట్ గెలుపొందిన సింధు ఆ తర్వాత తడబడింది. నాలుగో సీడ్ ధాటికి వరసగా రెండు సెట్లను 18-21, 10-21తో కోల్పోయిన తెలుగుతేజం టోర్నీ నుంచి వైదొలిగింది. అయితే.. బిజీ షెడ్యూల్ కారణంగా సరిపోను మ్యాచ్ సన్నద్ధత లేకపోవడం వల్లనే తాను ఓటమి పాలయ్యానని సింధు వాపోయింది. భారత స్టార్ ఒక్క రోజులనే మూడు మ్యాచ్‌లు ఆడింది. శనివారం ఉదయం 12:07 గంటలకు రెండో మ్యాచ్ ఆడిన తను.. ఆదివారం చెన్ యుఫీతో క్వార్టర్ ఫైనల్ కోసం కోర్టుకు వచ్చేసింది. దాంతో.. తీరిక లేకుండా ఆడడం, నిద్ర లేకపోవడానికి తోడు సరైన నిర్వహణ లోపించడం కారణంగా పతకం చేజారిందని సింధు తెలిపింది.




# 'ఆదర్శకుటుంబం' వేరే లెవెల్

'దాదాపుగా 20ఏళ్ల తర్వాత త్రివిక్రమ్‌తో కలిసి పనిచేశాను. తను రచన చేసిన నువ్వునాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలు క్లాసిక్ లవ్‌స్టోరీలుగా నిలిచాయి. మళ్లీ ఇన్నాళ్ల తర్వాత నాకోసం అద్భుతమైన కథను తెచ్చారు త్రివిక్రమ్. ఇందులో అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. ఊహించని ట్విస్టులుంటాయి. ట్రీట్మెంట్ కొత్తగా ఉంటుంది. 'ఆదర్శకుటుంబ' మామూలు కుటుంబం కాదు. ఇది వేరే లెవెల్. త్రివిక్రమ్ అద్భుతంగా హ్యాండిల్ చేశారు. మీరు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు' అని అగ్ర కథానాయకుడు వెంకటేశ్ నమ్మకం వెలిబుచ్చారు. ఆయన హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఆదర్శకుటుంబం: హౌస్ నెం 47 --ఖా 47'. శ్రీనిధిశెట్టి కథానాయిక. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించిన ఈ చిత్రం అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ప్రచారంలో భాగంగా ఈసినిమాలోని తొలి పాట 'నారాయణమ్మ..'ను మేకర్స్ విడుదల చేశారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఈ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో వెంకటేశ్ మాట్లాడారు. త్రివిక్రమ్ మాట్లాడుతూ 'వెంకటేశ్‌గారి 'పవిత్రబంధం' సినిమాతో నా సినీప్రయాణం మొదలైంది. 'నువ్వునాకు నచ్చావ్'తో మా బంధం బలపడింది. అందుకే ఆయనకు నేనెప్పుడూ కృతజ్ఞుడినై ఉంటా. ఈ పాట రామజోగయ్య అద్భుతంగా రాస్తే, అంతే అద్భుతంగా తమన్ స్వరపరిచారు. వెంకటేశ్‌గారితోపాటు శ్రీనిధిశెట్టి, డింపుల్ హయాతి, నివేద పేతురాజ్ పాటకు అందాన్ని తెచ్చారు. సినిమా కలర్‌ఫుల్‌గా ఉంటుంది' అని తెలిపారు.

# రామాయణ దృశ్యమాలిక





ఎన్నిమార్లు విన్నా.. ఎన్నిసార్లు కన్నా.. తనివితీరని పుణ్యగాథ 'రామాయణం'. అది మన దేశ సంపద. మన అస్తిత్వానికి ప్రతీక. అందుకే.. ఎన్నిసార్లు తెరకెక్కినా ఈ దృశ్యకావ్యాన్ని చూసేందుకు జనం సిద్ధంగానే ఉంటారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో దాదాపు 3వేల కోట్ల భారీ నిర్మాణ వ్యయంతో రెండు భాగాలుగా 'రామాయణం' తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. నితీశ్ తివారీ దర్శకత్వంలో నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈచిత్రంలో సీతారాములుగా సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తుండగా, రావణబ్రహ్మగా 'కేజీఎఫ్'ఫేం యశ్ కనిపించనున్నారు. తొలి భాగం దీపావళి కానుకగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈసినిమా ప్రమోషన్స్‌ని మేకర్స్ వేగవంతం చేశారు. ఆదివారం ఈ సినిమా నుంచి రెండు పోస్టర్లను విడుదల చేశారు. అందులో తొలి పోస్టర్ సీతారామలక్ష్మణులది కాగా, రెండో పోస్టర్ రావణబ్రహ్మది. వనవాసకాలంలో సీతాలక్ష్మణ సమేతంగా ధనుర్బాణాలతో కనిపిస్తున్న రామచంద్రమూర్తిని తొలిపోస్టర్‌లో చూడొచ్చు. రాముడిగా రణబీర్‌కపూర్, సీతగా సాయిపల్లవి, లక్ష్మణుడిగా రవి దూబే ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. ఇక సర్వాలంకారభూషితుడైన రావణబ్రహ్మగా యశ్‌ని రెండో పోస్టర్‌లో చూడొచ్చు. మహాశక్తివంతుడు, బ్రహ్మజ్ఞాని, లంకాధీశుడైన రావణుడ్ని ఈ పోస్టర్‌లో అద్భుతంగా ఆవిష్కరించారు. ఇందులో రావణపత్ని మండోదరిగా కాజల్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్న విషయం తెలిసిందే.

# ఆ రోజే నిజమైన డాటర్స్ డే



"ఆడవాళ్లకు నిజమైన స్వాతంత్ర్యం అంటే నేను నమ్మేది ఏంటంటే... ఒక ఆడపిల్ల రాత్రి పూట ఒంటరిగా నడవగలిగిన రోజు, చీకటి పడ్డాక పార్కులో కూర్చోగలిగిన రోజు, తనకు నచ్చిన దుస్తులు ధరించగలిగిన రోజు, ఎలాంటి భయం లేకుండా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉపయోగించగలిగిన రోజు, అలానే పబ్లిక్ ప్లేస్‌లో ఉన్నప్పుడు ఎలాంటి ప్రమాదం పొంచి ఉందో అని ఆలోచించని రోజు... నిజమైన 'డాటర్స్ డే'. ఆ రోజునే మనం నిజమైన డాటర్స్ డేని జరుపుకోవాలి" అని కృతీ సనన్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఆదివారం 'డాటర్స్ డే'ని పురస్కరించుకుని ఆమె ఈ విధంగా అన్నారు. ఇంకా సమాజంలో ఆడపిల్లల భద్రత గురించి ఆమె షేర్ చేసుకున్న కొన్ని విషయాలు ఈ విధంగా... "మీ కూతురు మీకు ఫోన్ చేసి 'నన్ను కొందరు పురుషులు వెంబడిస్తున్నట్లు అనిపిస్తోంది' అని చెబుతున్నట్లు ఊహించుకోండి, రాత్రిపూట ఒంటరిగా నడుస్తూ, భయంతో వెనక్కి తిరిగి చూసుకోవడం... ఇంటికి చేరేలోపే మీ కూతురి ఫోన్ స్విచ్ఛాఫ్ అయిపోవడం... ఇలాంటి పరిస్థితులను ఒక్కసారి ఊహించుకుని చూడండి... వీటి గురించి లోతుగా ఆలోచించండి. అప్పుడు మన ఆడపిల్ల భద్రత లేని సమాజంలో ఉన్న విషయం ఇంకా బాగా అర్థం అవుతుంది. ఆడపిల్ల ఇంటికి క్షేమంగా చేరిన తర్వాత కుటుంబ సభ్యులకు 'నేను ఇంటికి వచ్చేశాను' అని ఫోన్ చేసి చెప్పాల్సిన అవసరం లేని రోజు రావాలి. అలాంటి సురక్షితమైన ప్రపంచాన్ని కూతుళ్లకు అందించాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఆడపిల్ల బయటకు వెళ్లినప్పుడు లైవ్ లొకేషన్ షేర్ చేయడం, పెప్పర్ స్ప్రే వెంట తీసుకెళ్లడం, నడవడానికి బదులుగా క్యాబ్ బుక్ చేసుకోవడం, కేవలం సేఫ్‌గా భావించడం కోసం ఎవరికైనా ఫోన్ చేయడం... ఇవన్నీ కూడా తన జీవనశైలిలో భాగం చేసుకునేలా మనమే ఆమెను బలవంతం చేశాం" అంటూ కృతీ సనన్ షేర్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. కృతి చెప్పినది అక్షరాలా నిజం అని కొందరు, ఆడపిల్లల భద్రత విషయంలో ప్రపంచం చాలా మారాలని కొందరు నెటిజన్లు స్పందించారు.

# ప్రేమతో కూడిన హృదయం



తమిళ అగ్ర నటుడు విజయ్ సేతుపతి ప్రధానపాత్రలో టాలీవుడ్ ఫిల్మ్ మేకర్ పూరీ జగన్నాథ్ తెరకెక్కించిన పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'స్లమ్ డాగ్ : 33 టెంపుల్ రోడ్'. త్వరలో సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా సినిమా ప్రచారాన్ని మేకర్స్ వేగవంతం చేశారు. తాజాగా ఇందులో కీలకపాత్ర పోషిస్తున్న జరీనా వహాబ్ ఫస్ట్‌లుక్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. 'ప్రేమతో కూడిన హృదయం.. పోరాటాలతో నిండిన జీవితం' అంటూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో పొందుపరచిన క్యాప్షన్ జరీనా వహాబ్ పాత్రపై, ఈ సినిమా కథపై ఆసక్తిని పెంచింది. ఇందులో ఆమె జుబైదాగా కనిపించనున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా, దునియా విజయ్ విలన్‌గా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రానికి కెమెరా: సామ్ కె.నాయుడు, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, నిర్మాతలు: పూరీ జగన్నాథ్, చార్మీకౌర్, జె.బి.నారాయణ్‌రావు కొండ్రోళ్ల, నిర్మాణం: పూరీ కనెక్ట్స్.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967